APTEL 2009/31957 NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 29-10-2024 | సంపుటి : 15 | సంచిక : 118 | పేజీలు : 12 | వెల : 5/-




ఎర్రగొండపాలెంలో ఎస్ఎఫ్ఐ ధర్నా 5లో




సెట్విన్‌కు అండగా ప్రభుత్వం 6లో

మంత్రి పొన్నం వెల్లడి

# రేవంత్ బుర్ర నిండా విషమే!



- సీఎంపై మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శలు
- బాడీ షేమింగ్‌పై తన్నీరు హాట్ కామెంట్స్
- ఫామ్‌హౌజ్ ఘటన ప్రభుత్వ కుట్రేనని ఫైర్
- సీఎం రేవంత్‌కు విజన్ లేదని ఎద్దేవా
- పేదల పక్షాన నిలిచాడనే కేటీఆర్ టార్గెట్
- రేవంత్ రెడ్డికే బండి సంజయ్ సహాయమంత్రి
- ఫ్యామిలీ ఫంక్షన్‌ను రేవ్‌పార్టీగా అసత్య ప్రచారం
- రేవ్ పార్టీలో పిల్లలు, వృద్ధులు ఉంటారా?
- ఫామ్‌హౌజ్ ఫంక్షన్‌లో కేటీఆర్ సతీమణి లేరని స్పష్టం.

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

జన్వాడ ఫామ్‌హౌజ్ ఘటనపై బీఆర్ఎస్ కీలక నేత, మాజీ మంత్రి హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు సోమవారం తెలంగాణ భవన్‌లో హరీష్ రావు మీడి యాతో మాట్లాడారు. ఫామ్‌హౌజ్ ఘటన వెనుక ప్రభుత్వ కుట్ర ఉందని అనుమానం వ్యక్తం చేశారు. అది ఫామ్‌హౌజ్ కాదు. రాజ్ పాకాల కొత్త ఇల్లు. ఫ్యామిలీ ఫంక్ష న్‌ను రేవ్ పార్టీ అని అసత్య ప్రచారం చేస్తున్నారు. రేవ్ పార్టీలో పిల్లలు, వృద్ధులు ఉంటారా? అని హరీష్ రావు ప్రశ్నించారు. రాజకీయంగా ఎదుర్కోలేకనే కేటీఆర్ పై బురద జల్లుతున్నారని విమర్శించారు. మూసీ విషయం లో పేదల పక్షాన పోరాటం చేస్తున్న కారణంగానే కేటీఆర్ ను టార్గెట్ చేశారని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్‌కు

మిగతా 2వ పేజీలో...



## మందు పార్టీనే!

- ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి సంచలన ప్రకటన
- రేవ్ పార్టీ అని ఊదరగొట్టిన మీడియా, ప్రతిపక్షాలు

2లో



## అది ఫ్యామిలీ పార్టీ

- దొరికిపోయిన కాంగ్రెస్?
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద క్లారిటీ!
- సీఎం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ ఆగ్రహం
- కేటీఆర్‌పై అసూయతోనే వ్యక్తిగత దూషణలు

# వస్తారు!



- ప్రజల్లోకి వచ్చే యోచనలో మాజీ సీఎం కేసీఆర్
- ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టేందుకు స్కెచ్
- ఫాంహౌస్‌ను వీడే వ్యూహంలో గులాబీ బాస్
- ప్రజల మూడ్‌ను బట్టి మైదలాలని శ్రేణులకు గీతోపదేశం
- ప్రతిపక్ష నేత హెూదాలో ప్రజా సమస్యలపై పోరుబాట

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల్లోకి ఎప్పుడొస్తున్నారు? ప్రధాన ప్రతిపక్షనేత హెూదాలో ప్రజా సమస్య లపై కేసీఅర్ గళం విప్పుతారా? ప్రభుత్వ వైఫల్యాలపై ఫాంహౌస్‌లో మాజీ సీఎం కేసీఆర్ వ్యూహరచన చేస్తున్నారా? త్వరలో ఫాంహౌస్ నుంచి బయటకు రాబోతున్నారా? తెలంగాణ ప్రభుత్వానికి వ్యతిరేకంగా భారీ కార్యక్రమానికి ప్లాన్ చేస్తున్నారా? కేసీఆర్ ఫామ్ హౌజ్ నుంచి బయటకు రావటం లేదంటోన్న రాజకీయ ప్రత్యర్థులకు కేసీఆర్ తన మార్క్ రాజకీయాన్ని చూపించబోతున్నారా? బీఆర్ఎస్ వర్గాల్లో జరుగుతున్న చర్చ ఏంటి? గత ఏడాది

మిగతా 2వ పేజీలో...

## విధుల కేటాయింపులో విడ్డూరం!



2లో

# సభలకు నమస్కారం!

- హైదరాబాద్‌లో 144 సెక్షన్
- నెల రోజులపాటు అమలు
- సీవీ ఆనంద్ సంచలన నిర్ణయం
- నవంబర్ 28వరకు కొనసాగింపు
- శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు
- బహిరంగ సభలు, ర్యాలీలు నిషేధం





## బుచ్చమ్మది ప్రభుత్వ హత్యే!

- సర్కారుపై మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపణలు
- రాష్ట్రంలో పేదవాళ్లపైనే చట్టాలంటూ మండిపాటు
- హైడ్రా అనే పేరుతో బ్లాక్‌మెయిల్ సంస్థ
- ఇళ్లు కూలగొడుతామంటూ భయానక వాతావరణం
- గుడ్డెద్దు చేలోపడినట్టు ఇష్టం వచ్చినట్లు కూల్చివేతలు
- బుచ్చమ్మ కుటుంబానికి అండగా ఉంటామని వెల్లడి
- హైడ్రాతో ఆర్థికమంత్రికేం సంబంధమంటూ ప్రశ్న 2లో

## కాంగ్రెస్‌లోకి కేసీఆర్ సన్నిహితులు!



- బాంబు పేల్చిన పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్
- వారంతా తమకు టచ్‌లో ఉన్నారని ప్రకటన

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

పొంగులేటి చెప్పినట్లే బాంబులు పేలుతున్నాయి.నవంబర్ 01 నుండి బాంబులు పేలతాయని,బీఆర్ఎస్ కీలకనేతలు అరెస్ట్ లు కాబోతున్నట్లు ఇలా అనేక హెచ్చరికలు జారీ చేసారో? లేదో? బీఆర్ఎస్‌లో ప్రస్తుతం అలజడి మొదలైంది.నిన్న మె-ంత్తం కేటీఆర్ బావమరిది రాజ్ పాకాల ఫామ్ హౌస్ లో జరిగిన పార్టీ వ్యవహారం హాట్ టాపిక్ గా నడువగా ఈరోజు పీసీసీ చీఫ్? మహేష్ కుమార్ మరో బాంబు పేల్చాడు. తెలంగాణలో ఎమ్మెల్యేల చేరికలు కొనసాగుతాయని, కేటీఆర్‌కు అత్యంత సన్నిహితులు త్వరలోనే కాంగ్రెస్ లోకి వస్తారని ప్రస్తుతం వారంతా తమకు టచ్ లోనే ఉన్నారని చెప్పి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పెద్ద బాంబు పేల్చాడు. ఢిల్లీ పర్యటనలో భాగంగా, ఆయన కాంగ్రెస్ పార్టీకి చేరికల పై స్పందిస్తూ, పాత మరియు కొత్త నాయకత్వం సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కొంతమంది ఎమ్మెల్యేల్ని డీసీసీ అధ్యక్షులుగా నియమించే ప్రణాళిక ఉందని , కొత్త పీసీసీ కార్యవర్గం ఏర్పాటుకు కొంత సమయం పడుతుందని చెప్పుకొచ్చారు. ఇదే సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ పై తీవ్ర విమర్శలు చేశారు. కేటీఆర్ చేసిన తప్పులకు పదేళ్ల జైలు కూడా తక్కువేనని,నిరసనల పేరిట మాజీ మంత్రి హరీష్ రావు, కేటీఆర్ లు ప్రజలను రెచ్చగొడుతున్నారని మహేశ్ గౌడ్ వ్యాఖ్యానించారు.

# పేలని పొంగులేటి బాంబు!

- దక్షిణ కొరియా టూర్‌లో పొలిటికల్ బాంబ్‌పై వ్యాఖ్యలు
- తీరా ప్రెస్‌మీట్‌లో విషయం ప్రస్తావించని మంత్రి
- మంత్రి చెప్పిన బాంబులు ఎందుకు పేలనట్లు ?
- కాళేశ్వరంపై చర్యలు ఉంటాయని ప్రచారం
- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో చర్యలు



**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**

సియోల్ నుంచి మనం పోయిన తర్వా తనో? లేదా ఆ తర్వాత రెండు మూడు రోజుల్లో ఒకటో, రెండో పొలిటికల్ బాం బులు పేలుతాయి. ఇటీవల దక్షిణ కొరి యా టూర్ లో మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి మీడియా ప్రతినిధులతో చెప్పిన మాటలివి. నిన్న మంత్రి వర్గ సమావేశం నేపథ్యం లో ఈ కామెంట్స్ పై జోరుగా చర్చ సాగింది. మంత్రి వర్గ సమావేశం తర్వాత నిర్వహించే ప్రెస్ కాన్ఫరెన్స్ లో ఇందుకు సంబంధించి ప్రకటన ఉంటుం దని అంతా భావిం చారు. కానీ అలాంటి దేమీ జరగలేదు. దీంతో మంత్రి చెప్పిన పొలిటికల్ బాం బులు పేలలేదన్న కామెం ట్స్ వినిపి స్తున్న నేపథ్యం.గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన కాళేశ్వరంప్రాజెక్టు నిర్మాణం, విద్యుత్ కొనుగోళ్లు తదితర అంశాల పై ప్రస్తుత రేవంత్ సర్కార్ విచారణ చేస్తోంది.

**కాళేశ్వరంపై చర్యలు ఉంటాయని ప్రచారం**

కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంలో అవకత వకలు జరిగాయని బీఆర్ఎస్ నేతలు కోట్ల రూపాయలు దోచుకున్నారని కాంగ్రెస్ నేతలు ఎప్పటినుంచో ఆరోపిస్తున్నారు. మేడిగడ్డ బ్యారేజ్ కుంగిన నాటి నుంచి వారు ఈ ఆరోపణలు తీవ్రతరం చేశారు. ఇటీవల కాళేశ్వరం కమిషన్ ముందుకు హాజరైన అధికారులు సైతం తాము కేసీఆర్ చెప్పినట్లే చేశామని స్పష్టం చేశారు. దీంతో కేసీఆర్ పై చర్యలు ఉంటాయన్న అభిప్రాయం వ్యక్తం అయ్యింది.

**ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో చర్యలు?**

ఇంకా ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ సైతం తుది దశకు చేరుకుందని ఈ విషయంలో చర్యలు ఉంటాయన్న ప్రచారం సాగింది. కేసీఆర్, కేటీఆర్ ఆదేశాల మేరకే వారి రాజకీయ

మిగతా 2వ పేజీలో...

# సభలకు నమస్కారం!

- హైదరాబాద్‌లో 144 సెక్షన్
- నెల రోజులపాటు అమలు
- సీవీ ఆనంద్ సంచలన నిర్ణయం
- నవంబర్ 28వరకు కొనసాగింపు
- శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు
- బహిరంగ సభలు, ర్యాలీలు నిషేధం

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**



హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ సీవీ ఆనంద్ సంచలన నిర్ణయం తీసుకున్నారు.కమీషనరేట్ పరిధిలో 144 సెక్షన్ విధించారు. నెల రోజుల పాటు అంటే నవంబర్ 28వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు ఇది అమలులో ఉండబోతోంది. అనంతరం అప్పటి పరిస్థితులను బట్టి దీన్ని ఎత్తి-వేయాలా? అప్పటి పరిస్థితులను బట్టి దీన్ని ఎత్తివేయాలా?లేక కొనసాగించాలా? అనేది నిర్ణయిస్తారు. హైదరాబాద్‌లో తరచూ వివిధ ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు ధర్నాలు, ఆందోళనలు, రాస్తారోకోలు, బైఠాయింపులు,నిరసన ప్రదర్శనల్ని నిర్వహిస్తూ వస్తోండటం వల్ల నగర ప్రజలు ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటోన్నారని, శాంతి భద్రతల సమస్యలు తలెత్తుతున్నాయనే కారణంతో 144 సెక్షన్ విధించామని సీవీ ఆనంద్ వెల్లడించారు. భారతీయ నాగరిక సురక్ష సంహిత 2023లోని సెక్షన్ 163 ద్వారా తనకు సంక్రమించిన అధికారాల ఆధారంగాఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ మేరకు ఓ ప్రకటన విడుదల చేశారు.సెక్షన్ 144 అమలులో ఉన్న ఈ నెల రోజుల పాటు హైదరాబాద్ నగర పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ఆందోళనలు, ధర్నాలకు అనుమతి ఉండదు.

**బహిరంగ సభలు, ర్యాలీలపై నిషేధం**

బహిరంగ సభలు, ర్యాలీలను నిర్వహించడం నిషేధం. ఎలాంటి ప్లకార్డులు, జెండాలను ప్రదర్శించడానికీ పోలీసులు అనుమతి ఇవ్వరు. అయిదుగురు కంటే ఎక్కువ మంది ఒకేచోట గుమికూడి ఉండకూడదు. ధర్నాలను లోయర్ ట్యాంక్ బండ్, ఇందిరా పార్క్ వద్ద గల ధర్నా చౌక్ వద్ద మాత్రమే నిర్వహించాల్సి ఉంటుంది. హైదరాబాద్, సికింద్రాబాద్‌లలో ఆందోళనలను నిర్వహించడానికి అనుమతి లేదు. ఈ మధ్యకాలంలో హైదరాబాద్‌లో తరచూ ఆందోళనలు, నిరసన ప్రదర్శనలు కొనసాగుతున్నందున నగర పోలీస్ కమీషనర్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెబుతున్నారు. ఇటీవలే గ్రూప్ 1 అభ్యర్థుల ఆందోళనలు పెద్ద ఎత్తున జరిగిన విషయం తెలిసిందే. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సైతం అరెస్ట్ అయ్యారు.

# అది ఫ్యామిలీ పార్టీ

- దొరికిపోయిన కాంగ్రెస్?
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద క్లారిటీ!
- సీఎం డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారంటూ ఆగ్రహం
- కేటీఆర్‌పై అసూయతోనే వ్యక్తిగత ధూషణలు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**



అది రేవ్ పార్టీ కాదు ఫ్యామిలీ పార్టీ అంటూ బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ క్లారిటీ ఇచ్చారు. కేటీఆర్ బావమరిది ఫాంహౌజ్ లో జరిగిన పార్టీపై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ స్పందించారు. కేటీఆర్‌ను ఇరికించాలని రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారని హామీలు ఇచ్చి మాట తప్పి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహించారు. కేటీఆర్ కు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహించారు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కేపీ .వివేకానంద గౌడ్. రేవంత్ రెడ్డికి ప్రజల్లో ఆదరణ తగ్గుతోందని కేటీఆర్ పై అసూయతో వ్యక్తిగతంగా రేవంత్ రెడ్డి దూషణలు చేస్తున్నారని నిప్పులు చెరిగారు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్. కేటీఆర్ బావమరిది స్వంత ఇంట్లో కుటుంబ సభ్యులతో పార్టీ ఏర్పాటు చేసుకున్నారని క్లారిటీ ఇచ్చారు. స్వయంగా రాజ్ పాకాల ఇంటికి పోలీసులు,ఆబ్కారీ వాళ్ళు వెళ్లి సెర్చ్ చేశారని వెల్లడించారు. ఎలాంటి సెర్చ్ వారెంట్ లేకుండా రాజ్ పాకాల కుటుంబ సభ్యులను పోలీసులు ఇబ్బంది పెట్టారని నిప్పులు చెరిగారు కేపీ వివేకానంద గౌడ్. అధికారులు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని రిటైర్ అయినా మేము అధికారంలోకి వచ్చాక ఇబ్బంది పెట్టిన అధికారులను వదలబోమని హెచ్చరించారు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద గౌడ్. రేవంత్ రెడ్డి కొత్త నాటకానికి తెరలేపారని స్వంత ఇంట్లో పార్టీ చేసుకోవద్దా? అని ప్రశ్నించారు. పంచనామా రిపోర్టులో ఫారెన్ లిక్కర్ ఉన్నట్లు తేలిందని మా ఎమ్మెల్యే ఇటీవల ప్రయివేటు పార్టీకి వెళ్లి వస్తుంటే ఇరికించే ప్రయత్నం చేశారన్నారు ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్.

# బుచ్చమ్మది ప్రభుత్వ హత్యే!

- సర్కారుపై మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపణలు
- రాష్ట్రంలో పేదవాళ్లపైనే చట్టాలంటూ మండిపాటు
- హైడ్రా అనే పేరుతో బ్లాక్‌మెయిల్ సంస్థ
- ఇళ్లు కూలగొడుతామంటూ భయానక వాతావారణం
- గుడ్డెద్దు చేలోపడినట్లు ఇష్టం వచ్చినట్లు కూల్చివేతలు
- బుచ్చమ్మ కుటుంబానికి అండగా ఉంటామని వెల్లడి
- హైడ్రాతో ఆర్థికమంత్రికేం సంబంధమంటూ ప్రశ్న

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**



బుచ్చమ్మది కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యేనని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.హైడ్రా కూల్చివేతల భయంతో కూకట్‌పల్లి యాదవ బస్తీలో గుర్రంపల్లి బుచ్చమ్మ అనే మహిళ ఆత్మహత్య చేసుకుంది. బుచ్చమ్మ కుటుంబాన్ని ఇవాళ కేటీఆర్ పరామర్శించారు. ఆమె కుటుంబానికి అండగా ఉంటామని బీఆర్ఎస్ నేత కేటీఆర్ భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడిన కేటీఆర్ కీలక కామెంట్స్ చేశారు. ఇది ఆత్మహత్య కాదు. రేవంత్ సర్కార్ చేసిన హత్య అంటూ మండిపడ్డారు. అర్థం, పర్థంలేకుండా ఆనాలోచితంగా గుడ్డెద్దు చేలో పడినట్లు ఇష్టం వచ్చినట్లు కూకట్ పల్లిలోని నల్ల చెరువు వద్ద కూల్చివేతలు చేశారు. హైడ్రా అనే బ్లాక్ మెయిల్ సంస్థను పేదల మీదకు ఉసిగొల్పి నోటీసులు ఇవ్వకుండానే మీ ఇళ్లు కూలగొడుతామంటూ భయానక వాతావారణం ఈ కాంగ్రెస్ ప్రభుత్వం సృష్టించింది. పిల్లలు పుస్తకాలను తీసుకుంటామంటే కూడా తీసుకోనివ్వకుండా పేదల ఇళ్లు కూలగొడుతున్నారు. ఎక్కడ నా ఇల్లు కూలగొడ్తారో? మోనని బుచ్చమ్మ అనే మహిళ మూడు రోజులుగా ఆందోళన చెంది ఆత్మహత్య చేసుకున్నారు. వాళ్ల కుటుంబాన్ని చూస్తే బాధనిపిస్తోంది. ఎంతో కష్టపడి మా బిడ్డలకు ఉపయోగపడతదని ఇళ్లు కట్టామని బుచ్చమ్మ కుటుంబ సభ్యులు చెబుతున్నారు.గుడ్డెద్దుచేలోపడ్డట్లు ఇష్ట మొచ్చినట్లు కూకట్ పల్లిలోని నల్ల చెరువు వద్ద కూల్చివేతలు చేశారు ఆత్మహత్య చేసుకున్నారు. వాళ్లే పర్మిషన్లుఇచ్చి ట్యాక్స్ కట్టించుకొని వాళ్లే ఇల్లు కూలగొడతా రట. హైడ్రా అనే సంస్థ కారణంగానే బుచ్చమ్మ బలవన్మరణం పొందారు. ఇది ఆత్మహత్య కాదు. హైడ్రా అనే అరాచక సంస్థతో రేవంత్ రెడ్డి చేయించిన హత్య. మీ దిక్కుమాలిన చర్యల కారణంగా పేదలు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడింది. వేదశ్రీ అనే పాప ఏడుస్తూ పుస్తకాలు తీసుకుంటామంటే కూడా తీసుకో నివ్వకుండా ఇళ్లు కూలగొట్టారు. ఇంత అమానవీయంగా ప్రవర్తించాలా? ఈ రాష్ట్రంలో పేద వాళ్లకు మాత్రమే చట్టాలున్నాయా ? రేవంత్ రెడ్డి నీ అన్నకు మాత్రం ఎఫ్టీఎల్ లో ఉన్న ఇల్లుకు నోటీసులిస్తారా ? పేదవాళ్లు పుస్తకాలు తీసుకుంటామంటే కూడా తీసుకోనివ్వకుండా ఇల్లు కూల్చటమనేది ఇంతకంటే దిగజారిన, దిక్కుమాలిన చర్య ఏదైనా ఉంటుందా ? ఎన్నో హామీలు ఇచ్చి ఇందిరమ్మ ఇల్లు కడతాం, ఇంటి నిర్మాణానికి రూ.5లక్షలు అన్నారు. ఒక్క ఇల్లు కట్టలేదు.కానీ ఎన్ని ఇళ్లు కూలగొట్టావో?ప్రజలు గమనిస్తున్నారు హైదరాబాద్ లో మా-త్రమే కాదు ఊళ్లలో కూడా రేవంత్ రెడ్డి అరాచకం గురించి మాట్లాడుతున్నారు. నువ్వు నీ కేబినెట్ మంత్రులు ఏం చేస్తున్నారో? ప్రజలంతా చూస్తున్నారు. హైడ్రాతో ఆర్థిక మంత్రికి ఏంటీ సంబంధం. ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తాడు. ఐదు మంది బిల్డర్ల పేరు చెబుతాడు. ఎందుకిదంతా బ్లాక్ మెయిల్ దందానా?నీ మంత్రులు,నీ తమ్ముళ్ల కు ఇదేదందానా ? పెద్ద పెద్ద బిల్డర్లను బెదిరించి వాళ్ల దగ్గర దందా చేసి చందాలు తీసుకోవటానినా నీ ప్రభుత్వం ఉన్నది. గరీబోళ్ల ఇళ్లు కూలగొట్టి హైడ్రా పేరుతో దందా చేస్తున్నారు. ఈ హత్య కేసు రేవంత్ రెడ్డి పైన ఆయన హైడ్రా పైన పెట్టాలి. బుచ్చమ్మ కుటుంబానికి అండగా ఉంటాం. వారికి ఆర్థిక సాయం చేశాం. హైడ్రా బాధితులందరికీ బీఆర్ఎస్ అండగా ఉంటుంది. మీకు న్యాయసాయం చేస్తుంది. రాష్ట్రం మొత్తం మీద ఇవాళ అరాచకం నడుస్తోంది. గరీబోళ్ల పొట్టకొట్టే ప్రభుత్వ చర్యలపై పోరాడుతాం, న్యాయ పోరాటం కూడా చేస్తాం. గరీబోళ్లకు మేము అండగా ఉంటాం. వారికి బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు తోడుగా ఉంటారు. హైదరాబాద్ ప్రజలు మాకు ఓటు వేసినందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పగా, కసి పెంచుకుంది. కచ్చితంగా ఈ ప్రభుత్వం మీద మనందరం తిరగబడాల్సిందే." అని కేటీఆర్ అన్నారు. అవగాహన రాహిత్యంతో, అనాలోచితంగా రేవంత్ హైడ్రా అనే బ్లాక్ మెయిల్ సంస్థను పెట్టి పేదల మీదకు ఉసిగొల్పడంతో బుచ్చమ్మ బలవన్మరాణానికి పాల్పడింది. బుచ్చమ్మది ఆత్మహత్య కాదు రేవంత్ ప్రభుత్వంచేసిన హత్యే అని ట్విట్టర్ లో పోస్ట్ చేశారు.

# మందు పార్టీనే!

- ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి సంచలన ప్రకటన
- రేవ్ పార్టీ అని ఊదరగొట్టిన మీడియా, ప్రతిపక్షాలు

**బ్యూరోచీఫ్ - నీలగిరివార్త :**



నానా హడావుడి సృష్టించి రేవ్ పార్టీ అని ఊదరగొట్టిన మీడియా బీజేపీ, కాంగ్రెస్ నాయకులకు ఊహించని రీతిలో తెలంగాణ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కీలక ప్రకటన చేశారు. ఆ పార్టీలో లిక్కర్ మాత్రమే లభించిందని చెప్పి సంచలనం రేపారు. ఆయన ప్రకటనతో పార్టీలో డ్రగ్స్ వినియోగించలేదని స్పష్టమైంది. ఈ మేరకు జూపల్లి కృష్ణారావు చేసిన ప్రకటనతో కేటీఆర్ బావమరిది పార్టీ వివాదం తొలగినట్టు గా కనిపిస్తోంది. డ్రగ్స్ అని ఊదరగొట్టిన ప్రత్యర్థులకు చెంపపెట్టులా మంత్రి ప్రకటన ఉంది. హైదరాబాద్ శివారులోని జన్వాడ గ్రామ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ బావ మరిది రాజ్ పాకాల ఫామ్ హౌస్‌లో శనివారం రాత్రి ఓ పార్టీ జరిగిందని సమాచారం. విశ్వసనీయ సమాచారం మేరకు అధికారులు దాడులు చేశారు. అయితే రేవ్ పార్టీ జరిగిందని పూర్తి తప్పుడు ప్రచారం జరగడంతో తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపిన నేపథ్యంలో ఆదివారం రాత్రి తెలంగాణ ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు స్పందించారు. ఎవ రైనా ఫిర్యాదు చేస్తే దానిపై స్పందించి అధికారులు సోదాలు చేయడం సాధారణం. చట్టం ఎవరికీ చుట్టం కాదు. విశవాసనీయ సమాచారం అందడంతో ఎస్ఓటీ పోలీసులు, ఎక్సైజ్ అధికారులు ఫామ్‌హౌస్‌లో తనిఖీలు నిర్వహించారు. సాధారణ ప్రక్రియలో భాగంగానే అధికారులు సోదాలు చేశారని మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు.ఫామ్ హౌస్‌లో వేడుకలకు ఎక్సైజ్ శాఖ నుంచి ఎలాంటి ఈవెంట్ అనుమతి తీసుకోలేదని స్పష్టం చేశారు. అనుమతి లేకుండా మద్యం పార్టీ జరిగినట్లు అధికారులు గుర్తించినట్లు మంత్రి జూపల్లి తెలిపారు. నాన్ డ్యూటీ పెయిడ్ లిక్కర్ (విదేశీ మద్యం) ఎస్ఓటీ పోలీసులు, ఎక్సైజ్ శాఖ అధికారులు స్వాధీనం చేసుకున్నారు అని వివరించారు. దిగుమతి చేసుకున్న లిక్కర్ కు డ్యూటీ ఫ్రీ బిల్స్ చూపించలేదని జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. మంత్రి ప్రకటనతో కేటీఆర్ బావ మరిది నివాసంలో డ్రగ్స్ లేవని స్పష్టమైంది.

# పేలని పొంగులేటి బాంబు!

**మొదటిపేజీ తరువాయి..**

ప్రత్యర్థుల ఫోన్లను ట్యాప్ చేశారని కాంగ్రెస్ నేతలు అనేక సార్లు ఆరోపించారు. దీంతో వారిపై చర్యలు ఉంటాయని అంతా భావించారు. మరో వైపు ధరణికి సంబంధించి సైతం గత బీఆర్ఎస్ సర్కార్ పై కాంగ్రెస్ అనేక సార్లు ఆరోపణలు చేసింది. ఈ విషయమై కూడా ఇంత వరకు చర్యలు చేపట్టలేదు. నిన్న కేబినెట్ మీటింగ్ తర్వాత కూడా ఈ అంశంపై ఎలాంటి ప్రకటన రాలేదు.

**బాంబులు ఎందుకు పేలనట్లు ?**

అయితే మంత్రి చెప్పినట్లుగా పొంగులేటి బాంబులు ఎందుకు పేలలేదన్న చర్చ పొలిటికల్ సర్కిల్స్ లో జోరుగా సాగుతోంది. అయితే ప్రభుత్వం ఆచితూచి ముందుకు వెళ్లాలని భావిస్తోందన్న చర్చ నడుస్తోంది. అన్ని ఆధారాలతోనే చర్యలు ఉంటాయని.. తొందరపడి ముందుకు వెళ్లొద్దన్నది ప్రభుత్వ ఆలోచనగా తెలుస్తోంది. ఈ నేపథ్యంలోనే నిన్న మంత్రి ప్రకటన లేదన్న టాక్ కాంగ్రెస్ వర్గాల్లో వినిపిస్తోంది. ఐతే నిన్న ప్రెస్ మీట్ సమ-యంలో మంత్రి పొంగులేటి ఈ విషయంపై ప్రస్తావించారు. దీపావళి పటాసుల కన్నా ముందే రాజకీయ బాంబు పేలుతుందని స్పష్టం చేశారు. దీంతో మంత్రి చెప్పినట్లుగా దీపావళిలోగా అయినా బాంబులు పేలుతాయా? లేదా? అన్న అంశంపై ఉత్కంఠ నెలకొంది.

# విధుల కేటాయింపులో విడ్డూరం!

**నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్ :**



గని కార్మికుల సర్ఫర్స్ విధుల కేటాయింపులో విడ్డురంగా మారింది మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా. మూడు నెలల క్రితమే ఏరియా వ్యాప్తంగా 108 సర్ఫర్స్ జనరల్ మాజ్దూర్ విధుల కోసం పెద్ద సంఖ్యలో కార్మికులు దరఖాస్తులు పెట్టుకున్నారు. ఎంతో పారదర్శకంగా జరగాల్సిన కేటాయింపులో మితిమీరిన రాజకీయ జోక్యం ఒక్కేతైతే జీఎం సంజీవ్ రెడ్డి అనారోగ్యం కారణంగా మూడు మాసాల వరకు కార్మికులకు మోక్షం లభించలేదు. కొన్నిరోజుల క్రితం విడతల వారిగా 108 సర్ఫర్స్ జనరల్ మాజ్దూర్ విధులకు 98 మంది కార్మికుల సీనియారిటీ ప్రకారం కేటాయింపు చేయగా మరో పది సర్ఫర్స్ విధులకు వైద్యులచే పరీక్షించి కేటాయింపు కొనసాగుతోంది. రోడ్డు ప్రమాదంలో పలుమార్లు తీవ్రంగా గాయపడిన కార్మికుడు చేసుకున్న దరఖాస్తు పట్ల అధికార దుర్వినియోగం జరిగిందని అనడానికి కార్మికుడి పెట్టుకున్న దరఖాస్తు వివరాలను అధికారికంగా ప్రకటించకపోవడం వైద్యులచే పరీక్షలు సైతం జరపకుండా ఉండటం పట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ జోక్యం కారణంగా కార్మికులకు తీరని నష్టం జరుగుతుంది అనడానికి అద్దం పడుతోంది ఇటీవల పలువురికి కొంతకాలం పాటు సర్ఫర్స్ విధులు కేటాయించడం. బహిరంగంగా ప్రకటించాల్సిన కార్యాలయ కార్యకలాపాల సమాచారం కేవలం ఒకరిద్దరు అధికారుల చేతిలో ఉందని ఆరోపణలు జిల్లా వ్యాప్తంగా లేకపోలేదు. ఏరియా జీఎం సంజీవ్ రెడ్డి వివరణ కోరుతూ చరవాణికి ప్రయత్నం చేయగా వారు అందుబాటులోకి రాకపోవడం పట్ల పూర్తి వివరాలతో మరో కథనం కొనసాగింపు..

# రేవంత్ బుర్ర నిండా విషమే!

**మొదటిపేజీ తరువాయి..**

తెరతీశారని విమర్శించారు.వివిధ వర్గాల నుంచి వస్తోన్న వ్యతిరేకతతో రేవంత్ రెడ్డి వణికిపోతున్నారు. బండి సంజయ్ తన స్థాయికి తగ్గించుకుని మాట్లాడుతున్నారు. రేవంత్ రెడ్డితానా అంటే బండి సంజయ్ తందానా అంటున్నారు. బాధ్యత కలిగిన హోంశాఖ సహాయ మంత్రిగా ఉన్న బండి సంజయ్ అవాస్తవాలు మాట్లాడటం బాధాకరమైన విషయం. రేవంత్ రెడ్డి తరుపున బండి సంజయ్ వకాల్తా పుచ్చుకున్నారని విమర్శించారు. బండి సంజయ్ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి కాదు. రేవంత్ రెడ్డికి సహాయ మంత్రిగా పనిచేస్తున్నారని కీలక ఆరోపణలు చేశారు. రేవంత్ రెడ్డికి మెదడు నిండా విషమే తప్ప విజన్ లేదని ఎద్దేవా చేశారు. కేటీఆర్ క్యారెక్టర్‌ను దెబ్బతీసే ప్రయత్నం చేయటం మంచిది కాదు. ఫామ్‌హౌజ్ ఫంక్షన్‌లో కేటీఆర్ సతీమణి లేరని స్పష్టం చేశారు.అసలు రాష్ట్రంలో అన్ని వర్గాలు ఆందోళనలు చేస్తున్నాయి. స్వయంగా పోలీసులే రోడ్లమీదకు వచ్చి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేయడం చరిత్రలో తొలిసారి అని అన్నారు. రుణమాఫీ పై ప్రశ్నించినందుకు సీఎం రేవంత్ తనను బాడీ షేమింగ్ చేశారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయనకు పాలన చేతకాదని నోటికి వచ్చినట్లు తిట్టడమే సాధ్యమవుతుందని అన్నారు.

# వస్తారు!

**మొదటిపేజీ తరువాయి..**

నవంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తర్వాత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. మే 13న జరిగిన లోక్‌సభ ఎన్నికల కోసం బీఆర్ఎస్ అభ్యర్థుల తరుపున కేసీఆర్ ప్రచారం నిర్వహించారు. అయితే పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క స్థానాన్ని కూడా గెలుచుకోలేకపోయింది. 17స్థానాలకు గాను ఎనిమిది సీట్లను అధికార కాంగ్రెస్ ఎనిమిది సీట్లను బీజేపీ గెలుచుకోగా మరో స్థానాన్ని ఎంఐఎం కైవసం చేసుకుంది. కొన్ని సీట్లలో బీఆర్ఎస్‌కు డిపాజిట్ కూడా దక్కలేదు. ఈ నేపథ్యంలో పార్లమెంట్ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జనాల్లోకి రావటం లేదు. ఫాంహౌజ్‌కే కేసీఆర్ పరిమితమయ్యారు. ప్రధాన ప్రతిపక్షనేతగా ప్రజా సమస్యలపై మాట్లాడకపోవటంతో కేసీఆర్‌పై విమర్శలు వస్తున్నాయి. ప్రజలు అనేక విషయాల్లో ఇబ్బందులు పడుతున్నప్పటకీ కేసీఆర్ స్పందించడం లేదన్న వాదన బలంగా వినిపిస్తోంది. ప్రతిపక్ష నేత కేసీఆర్ ప్రజల్లోకి రావాలని ప్రభుత్వనికి సలహాలు సూచనలు ఇవ్వాలని పదే పదే ముఖ్యమంత్రితో పాటు కాంగ్రెస్ నేతలు అంటున్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారంటీల హామీతో పాటు రైతు రుణమాఫీపై నిరసనలు జరుగుతున్నాయి. రైతు రుణమాఫీ, రైతు భరోసాపై రైతుల్లో ప్రజల్లో చర్చ జరుగుతోంది. హైడ్రా కూల్చివేతలు, మూసీ పునర్జీవానికి వ్యతిరేకంగా ప్రజలు నిరసనలు వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలతో ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో వరదలొచ్చాయి. వరదలతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు పడినా కేసీఆర్ కనీసం స్పందించలేదన్న చర్చ జరుగుతోంది. క్షేత్రస్థాయిలో పర్యటన చేయకపోయినా కనీసం ప్రజలకు భరోసా ఇవ్వలేదని మాజీ సీఎం కేసీఆర్‌పై విమర్శలు వస్తున్నాయి. మరోవైపు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి డిసెంబర్7తో ఏడాది పూర్తి అవుతుంది. ఈ నేపథ్యంలో డిసెంబర్ వరకు రేవంత్ రెడ్డి సర్కార్‌కు సమయం ఇవ్వాలని కేసీఆర్ భావిస్తున్నారని టాక్ వినిపిస్తోంది. డిసెంబర్‌లో కేసీఆర్ బయటకు రాకపోతే వచ్చే సంవత్సరం ఫిబ్రవరిలో కేసీఆర్ ప్రజల్లోకి వచ్చే అవకాశం ఉందన్న చర్చ జరుగుతోంది. అప్పటి వరకు రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉంది. కాబట్టి ఆ సమయం లో కేసీఆర్ వాయిస్ ప్రజల్లోకి వెళ్తే అత్యధిక లోకల్ బాడీ స్థానాలు బీఆర్ఎస్ గెలుచుకుంటుందన్న చర్చ జరుగుతోంది. గ్రామపంచాయతీ ఎన్నికల షెడ్యూల్ వచ్చే నాటికి ప్రజల్లోకి వెళ్లాలని కేసీఆర్ భావిస్తున్నట్లు సమాచారం. ఇందులోభాగంగా తన ఫాంహౌస్‌లో కేసీఆర్ రూట్ మ్యాప్‌ను సిద్ధం చేసుకుంటున్నట్లు సమాచారం. రైతులు, మహిళలు, నిరుద్యోగ, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై కేసీఆర్ స్టడీ చేస్తున్నారట. ప్రజా సమస్య డిసెంబర్ తర్వాత గ్రౌండ్‌లోకి వెళ్లబోతున్నట్లు తెలుస్తుంది. మరోవైపు స్థానిక సంస్థల ఎన్నికలు సైతం జరిగే అవకాశముంది. ఈలోగా ప్రజా సమస్యలపై గళం విప్పి లోకల్ బాడీ ఎన్నికల్లో సత్తా చాటాలని కేసీఆర్ పట్టుదలతో ఉన్నారట. పార్టీ సీనియర్ నేతలు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ భేటీల్లో రాష్ట్ర రాజకీయలపై చర్చిస్తున్నారట. ప్రజలు ప్రభుత్వంపై ఎలాంటి అభిప్రాయంతో ఉన్నారు? ఉద్యోగ వర్గాలు ఏమనుకుంటున్నాయి? నిరుద్యోగు యువత, విద్యారంగం సహా వివిధ అంశాలపై ఆరా తీస్తున్నారట. ఇదే సమయంలో బీఆర్ఎస్ పరిస్థితి క్షేత్రస్థాయిలో ఎలా ఉంది. పార్టీలో యాక్టీవ్‌గా పనిచేస్తున్న నేతల వివరాలను సైతం కేసీఆర్ తెలుసుకుంటున్నారట. మరోవైపు రైతు రుణమాఫీ, హైడ్రా కూల్చివేతలు, మూసీ పునర్జీవంపై ప్రజల మూడ్ ఎలాఉందనే విషయం పై కేసీఆర్ స్టడీచేస్తున్నారట. ఎమ్మెల్యేల ఫిరాయింపులపై కూడా పార్టీ నేతలతో కేసీఆర్? చర్చిస్తున్నట్లు సమాచారం. క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను ఆరా తీస్తూనే నేతలకు తగిన సూచనలు ఇస్తున్నట్లు తెలిసింది. ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించడంతో పాటు సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని నేతలకు దిశానిర్దేశం చేస్తున్నట్లు సమాచారం. ప్రజల మూడ్‌ను బట్టి ముందుకు వెళ్లాలని పార్టీ నేతలకు మాజీ సీఎం కేసీఆర్ ఆదేశాలు ఇచ్చారట. ఇదే సమయంలో పార్టీ బలోపేతంపై కూడా కేసీఆర్ ఫోకస్ పెట్టనున్నట్లు సమాచారం. నిజానికి 14ఏళ్ళు ఉద్యమ పార్టీ తర్వాత పదేళ్ళు అధికారంలో ఉన్నప్పటికీ బీఆర్ఎస్ కు క్షేత్రస్థాయిలో అంతగా బలం లేదన్న చర్చ జరుగుతోంది. ఈనేపథ్యంలో క్షేత్రస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని కేసీఆర్ నిర్ణయించారట. ఈనేపథ్యంలో డీఎంకే లాంటి పార్టీల మాదిరి బీఆర్ఎస్‌ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలని కేసీఆర్ ప్రణాళికలు రచిస్తున్నారట. గ్రామస్థాయి మొదలుకొని మండల, నియోజకవర్గం, జిల్లా కమిటీలు, అనుబంధ కమిటీలు త్వరలోనే వేయనున్నట్లు సమాచారం. పార్టీని బలోపేతం చేసిన తర్వాత క్యాడర్‌కు శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ అధినేత భావిస్తున్నారట. మరోవైపు కేటీఆర్, హరీష్ రావు ప్రజాక్షేత్రంలో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం టార్గెట్ ప్రజల్లో ఉండేందుకు కేటీఆర్, హరీశ్‌లు పోటీ పడ్తున్నారని సొంత పార్టీలోనే చర్చ నడుస్తుంది. బావ, బావమర్దుల పోటీ వల్ల పార్టీ కనీసం ప్రజల్లో ఉంటోందన్న చర్చ నడుస్తుంది. ఇదే సమయంలో కేసీఆర్ సైతం బయటకు వస్తే బీఆర్ఎస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం వస్తుందని పార్టీ నేతల్లో చర్చ జరుగుతోంది. కేసీఆర్ ఆలోచనలు ఎవరికీ అంతు చిక్కవు. ఇలాంటి సమయంలో కేసీఆర్ ఎలాంటి వ్యూహాలతో ప్రజల్లోకి రానున్నారనే విశయం మాత్రం ఆసక్తి రేపుతోంది.

NEELAGIRI VARTHA TELUGU DAILY
neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక
మన కోసం మన వార్త
తెలంగాణ ఉమ్మడి జిల్లాలు
మంగళవారం
29-10-2024
05



## నేడే పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు ను సందర్శించేందుకు మంత్రులు రాక



పెద్ద దోర్నాల అక్టోబర్ 28.

ప్రకాశం జిల్లా, పెద్దదోర్నాల మండలం, కొత్తూరు గ్రామం వద్ద ఉన్న పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును సందర్శించేందుకు మంగళవారం ఉదయం ఎనిమిది గంటలకు జల వనరుల శాఖ మాత్యులు నిమ్మల. రామానాయుడు, మంత్రులు గొట్టిపాటి రవికుమార్, బాల వీరాంజనేయ స్వామి, ఎం.పీ మాగుంట. శ్రీనివాసరెడ్డి,కలెక్టర్ తమీ మ్. అన్సా రీ య. ఉమ్మడి ప్రకాశం జిల్లా ఎమ్మెల్యేలు, ఇన్చార్జీలు, కార్పొరేషన్ చైర్మన్లు, అధికారులు, పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టును సందర్శనకు వస్తున్నారు. దోర్నాల పట్నంలోని టిడిపి కార్యాలయంలో ఎ రీ షన్ బాబు మాట్లాడుతూ వెలుగొండ ప్రాజెక్ట్ మన ప్రాంతానికి ఆవశ్యకత అనేది తెలియపరిచేందుకు ఈ కార్యక్రమానికి ఎర్రగొండపాలెం నియోజకవర్గ రైతులు , ప్రజలు అందరూ పాల్గొనాలని ఎరిక్షన్ బాబు పిలుపునిచ్చారు.

## దోర్నాల మండలంలో 200 మంది టిడిపి కొత్త సభ్యత్వం, రెన్యువల్, నమోదు.

పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 28.




ఎర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి గూడూరి. ఎరిక్షన్ బాబు ఆదేశాల మేరకు దోర్నాల మండలంలో ఇప్పటివరకు 200 మంది రెన్యువల్, కొత్త సభ్యత్వం నమోదు చేయడం జరిగిందని, ఈదర. మల్లయ్య, ఒంగోలు పార్లమెంట్ టి ఎన్ టి యు సి.ప్రధాన కార్యదర్శి%ఉ% యూనిట్41 ఇన్చార్జి తెలిపారు. ఈదర్. మల్లయ్య. మాట్లాడుతూ దోర్నాల మండలంలోని నాయకులకు కార్యకర్తలకు బూతు ఇన్చార్జిలకు సభ్యత్వ కార్యక్రమంలో ఇబ్బందులు ఉన్న ఏ గ్రామమైన ఏ బూతులో అయినా రెన్యువల్ కానీ,కొత్త సభ్యత్వం చేయించాలనిఅన్నారు. సభ్యత్వం చేసుకోవాలనుకున్నవారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు నాకు ఫోన్ చేసిన ఎడల,నేను సభ్యత్వం నమోదు చేయుటకు సిద్ధంగా ఉన్నాను అన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో దోర్నాల మండలం సభ్యత్వ నమోదులో ముందు వరసలో ఉండే విధంగా చూసుకోవాలని మండల నాయకులకు కార్యకర్తలకు బూతు ఇంచార్జ్ లకు తెలియజేస్తున్నా అన్నారు. సభ్యత్వం నమోదు చేయుటకు ఈ ఫోన్ నెంబర్ కు 8096701639, 8555838759. ఫోన్ చేయాలని ఈదర.మల్లయ్య అన్నారు.

## పోలీసుల అమరవీరుల సంస్మరణ దినోత్సవాలు



ఎమ్మిగనూరు నీలగిరి వార్త(28 అక్టోబరు)

ఎమ్మిగనూరు పట్టణంలో పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా డిఎస్పి ఉపేందర్ బాబు పట్టణ సిఐ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు సేవ గుణం తో పండ్లు అందించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసులు అమరవీరుల సంస్మరణ దినం ప్రతి సంవత్సరం అక్టోబర్ 21న జరుపుకుంటారు.భారత్‌చైనా సరిహద్దుల్లో ఆక్సయ్ చిన్ ప్రాంతంలో 16 వేల అడుగుల ఎత్తున రక్తం గడ్డకట్టే మంచు పర్వతాల మధ్య ఉన్న వేడి నిట్టిబుగ్గ (హాట్ స్ప్రింగ్) అమర జవాన్లు త్యాగాలకు ప్రతికగా మన మధ్య నిలిచి ఉంది. దేశవ్యాప్తంగా విధినిర్వహణలో అసువులుబాసిన పోలీసులు స్మరిస్తూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినం గా పాటించడం ఆనవాయితీ.ఈ సంవత్సరం కూడా అక్టోబర్ 21 నుండి 31వ తేది వరకు పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా జరుపుకోనున్నారు ఈ కార్యక్రమంలో టిడిపి మాజీ కమిషనర్ యం మధు బాబు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావుకు అపూర్వ స్వాగతం ఘన సన్మానం



పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 28.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలం, పంచాయతీ కార్యదర్శిగా సాధారణ బదిలీలో భాగంగా పెద్దదోర్నాల మేజర్ పంచాయతీ కార్యదర్శి గా నియమితులైన శివ కోటేశ్వరరావు కు మేజర్ పంచాయతీ సర్పంచి చిత్తూరి. హారిక ఆధ్వర్యంలో గ్రామ సచివాల సిబ్బంది గ్రామపంచాయతీ సిబ్బంది. స్వాగతం పలుకుతూ పూలమాలతో శాలువలతో సోమవారము ఘనంగా సన్మానించారు. మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి శివ కోటేశ్వరరావు మాట్లాడుతూ 2014 సంవత్సరంలో తను ఉద్యోగ బాధ్యతలు స్వీకరించాలని. చిన్న దోర్నాల పంచాయితీ సెక్రటరీగా, మొదట ఉద్యోగ ప్రస్థానం మొదలైందని అన్నారు. పెద్ద దోర్నాల మండలంలో తనకు వెనలేని అనుబంధం ఉందని,అన్నారు. మండలంలోని ప్రజాప్రతినిధులు, గత ఐదు సంవత్సరాలు, మండలంలో విధులు నిర్వహించిన, అనుభవం తనకుందని అన్నారు. పెద్ద దోర్నాల పంచాయతీ లో ఉన్న సమస్యలను సత్వరమే పరిష్కరించడానికి తన వంతు, శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచ్ చిత్తూరి. హారిక.,ఉపాధ్యాయులు కరుణాకరన్, సన్నిధి కిరణ్ కిషోర్ కుమార్, మందగిరి వర్ధన్,గోపి, ఎస్.కె.కాసిం, ఏసు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఎర్రగొండపాలెంలో ధర్నా...

**ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించాలి : షేక్ హిదాయతుల్లా**
**సమస్యల పై స్పందించకపోతే కలెక్టరేట్ ముట్టడిస్తాం : సిహెచ్ వినోద్**
**పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలు, స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలి : వెంకటరావు**
**డిప్యూటీ తహశీల్దార్‌కు వినతిపత్రం సమర్పించిన : ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు**

బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

విద్యారంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న మెస్ చార్జీలు,స్కాలర్‌షిప్స్,ఫీజు రీయింబర్స్ మెంట్ చెల్లించాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ)ఆధ్వర్యంలో మండల కార్యదర్శి షేక్ హిదాయతుల్లా నేతృత్వంలో సోమవారం నాడు ఎర్రగొండపాలెం పట్టణ ప్రధాన రహదారుల వెంట ర్యాలీ చేపట్టి,అనంతరం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా " షేక్ హిదాయతుల్లా " మాట్లాడుతూ ప్రకాశం జిల్లా వ్యాప్తంగా డిగ్రీ,ఇంజనీరింగ్,ఇతర కోర్సులు చదువుతున్న 47423 మంది విద్యార్థులకు 2023-24 సంవత్సరానికి సంబంధించి ఒక క్వార్టర్ మాత్రమే విడుదల చేశారన్ని,మిగతా 3 క్వార్టర్లు విడుదల కాలేదన్నారు.ప్రభుత్వ లెక్కల ప్రకారం ప్రకాశంజిల్లా వ్యాప్తంగా గత ఏడాదికి సంబంధించి1,093,289,253 (109 కోట్ల 32లక్షల 89వేల 253రూపాయలు) పెండింగ్ లో వున్నట్లుగా ఆయన తెలిపారు.అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి " సిహెచ్ వినోద్ "మాట్లాడుతూ 2024-25 విద్యాసంవత్సరానికి 3వ క్వార్టర్ గడుస్తున్నా నేటికీ విడుదల కాలేదు గత ఏడాది ఈఏడాది కలిపి సుమారు 218కోట్లు పెండింగ్ ఉందన్నారు. అంతేకాకుండా త్వరలోడిగ్రీ,ఇంజినీరింగ్,ఇతర సెమిస్టర్ పరీక్షలు జరగనున్నాయి పరీక్షలకు ముందుగానే విద్యార్థులు ఫీజు బకాయిలు కాలేజీకి చెల్లించాలని ఒత్తిడి ఉన్నది. ఒకవైపు పరీక్షలు ఒత్తిడి మరోవైపు ఫీజులు ఒత్తిడితో విద్యార్థులు సతమతం అవుతున్నారు.పీజీ విద్యార్థులకు రావాల్సిన బకాయిలు నేటికీ పెండింగ్ లో వున్నాయి.జీవోనంబర్ 77రద్దు చేసి పీజీ కి రియంబర్స్ మెంట్ కల్పించాలి.సంక్షేమ హాస్టళ్లకు మెస్ చార్జీలు పెండింగ్లో ఉన్నాయి పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. ఫీజుల విషయంలో గందరగోళానికి తెరదించాలన్ని కోరారు. గత వైసిపి ప్రభుత్వం విద్యాదీవెన పథకం పేరుతో మొత్తం ఫీజును 4క్వార్టర్ లలో ఇవ్వాలని నిర్ణయించారు.ఫీజులు తల్లిదండ్రుల ఖాతాలో జమ చేసి తల్లిదండ్రులే కాలేజీలో నేరుగా కట్టేలా అమలు చేసింది.అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత విద్యాశాఖ మంత్రి లోకేష్ గారు ఈ పథకాన్ని తప్పు పట్టారు దీనివలన సకాలంలో ఫీజులు విడుదల చేయనప్పుడు ఆ భారం విద్యార్థులపై పడుతుందని,ఆంక్షలు పేరుతో కోతలు విధిస్తున్నారని,మేము అధికారంలోకి వస్తే పాత పద్ధతిలోనే రియంబర్స్మెంట్ పదకం పేరుతో ఫీజులను కాలేజీ ఖాతాల్లోనే జమచేసి విద్యార్థులకు ఫీజుల భారం లేకుండా చదువు




చెప్తామన్నారు.చివరగా ఎస్ఎఫ్ఐ ఎర్రగొండపాలెం అధ్యక్షులు " వెంకటరావు " ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు ముగిసిన సందర్భంగా విద్యార్థులకు ఇచ్చిన హామీని అమలు చేసి మంచి ప్రభుత్వం అనిపించుకోవాలని,ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యార్థుల తల్లుల ఖాతాలో వేస్తారా..?కాలేజీ యాజమాన్యం ఖాతాలో వేస్తారా అనే విషయం పై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న విద్యా దీవెన,వసతి ధీవెన ఫీజులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.
ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్నం భోజనం పథకం అమలు చేయాలి.తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి 15000 వెంటనే అమలు చేయాలి.లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యా సమస్య పై పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ కార్యక్రమానికి సుమారుగా ఎస్ఎఫ్ఐ వందమందికి పైగా విద్యార్థులు పాల్గొని ర్యాలీ,ధర్నా వంటి కార్యక్రమాలు విజయవంతంగా చేపట్టారు.

## సలాం పోలీస్.. మీ సేవలు వెలకట్టలేనివి...

**శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులదే కీలక పాత్ర : డీఎస్పీ నాగరాజు**
**రక్షక భటుల సేవలు అనిర్వచనీయం : సీఐ ప్రభాకరరావు**
**వెనుకడుగు వేయని ధీరులే పోలీసులు :ఎస్ .ఐ.చౌడయ్య**
**పోలీసు అమరవీరుల సంస్మరణలో " భారీ రక్తదాన శిబిరం " నిర్వహణ**

బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

దేశవ్యాప్తంగా అనేక మంది పోలీసులు నేరాలను అదుపు చేసే క్రమంలో ప్రాణాలు కోల్పోయారు.పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఎర్రగొండపాలెం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రభాకరరావు నేతృత్వంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి.ఎస్.పి నాగరాజు హాజరయ్యారు.ఈ సందర్భంగా డిఎస్పి నాగరాజు మాట్లాడుతూ "కనిపించే మూడు సింహాలు నీతికి న్యాయానికి ధర్మానికి సంకేతాలైతే..కనిపించని నాలుగో సింహమేరా పోలీస్"...ఇది ఓ సినిమాలో హీరో చెప్పే డైలాగ్. మలో కొందరి పోలీసులను చూస్తే ఇది నిజమే అనిపిస్తుందన్ని, శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తిస్తుంటారన్నారు. అనంతరం సర్కిల్ ఇన్స్పెక్టర్ " ప్రభాకర్ రావు "మాట్లాడుతూ ప్రపంచమంతా నిద్రపోతున్నా,మేల్కొని డ్యూటీ చేసేది ఒక్క పోలీసు మాత్రమే. కుటుంబాన్ని,పండగలు పబ్బాలను సైతం త్యజించి, ప్రజల కోసం పనిచేసే రక్షక భటుల సేవలు అనిర్వచనీయం అంటూ ఆయన ప్రసంగించారు.చివరగా పట్టణ ఎస్సై " చౌడయ్య "మాట్లాడుతూ పోలీసులు ఒక్కోసారి ప్రాణాలను సైతం పణంగా పెట్టాల్సివస్తదని తెలిసినా వెనుకడుగు వేయని ధీరులంటూ ఆయన కితాబిచ్చారు.తదుపరి ఎర్రగొండపాలెం ప్రభుత్వ వైద్యశాల సూపరిడెంట్ మాట్లాడుతూ అసలు పోలీసులు లేని వ్యవస్థను ఊహించుకోలేమన్నారు.ఈ రక్తదాన కార్యక్రమంలో సుమారుగా 100 మంది దాతలు స్వచ్ఛందంగా రక్తదానం ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమానికి పలువురు రాజ





కీయ నేతలు,స్వచ్ఛంద సంస్థల సభ్యులు,ఆయా కుల సంఘాల నాయకులు,పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ వైద్యుడి పై సమగ్ర దర్యాప్తు చేపట్టాలి : పర్రె కోటయ్య



**సమాచారంహక్కు చట్టాన్ని పాటించని డి ఎం అండ్ హెచ్ ఓ పై చర్యలేవి..?**
**నిజనిర్ధారణ కమిటీ ఏర్పాటుకు ప్రభుత్వంను డిమాండ్ చేసిన " కొచ్చర్ల వినయ్ రాజు "**

బ్యూరో ఇంచార్జీ(కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

సోమవారం జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో జై భీమ్ రావ్ భారత్ పార్టీ జిల్లా అధ్యక్షులు పర్రె కోటయ్య స్వయంగా జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి ని కలసి పలు ప్రజాసమస్యల పై అర్జీ అందజేయడం జరిగింది.అనంతరం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా కేంద్రంలో అనధికారికంగా నిర్వహిస్తున్న " రీ జాయిన్ ఫిజియోథెరపీ " హాస్పిటల్ కు అనుమతులు ఉన్నవా..? లేవా..? అని బాపట్లజిల్లా డిఎం అండ్ హెచ్ ఓ కు సమాచారం హక్కు చట్టం 2005 ప్రకారం సమాచారం అడిగినందుకు ఆ విషయాన్ని తెలుసుకున్న " కనకాల మధు బాబు " తనను అనేకసార్లు బెదిరింపులకు గురిచేసారన్నారు." కనగాల మధుబాబు " బాపట్ల పట్టణంలో రీ జాయిన్ ఫిజి



యోథెరపీ సెంటర్ ను బి.పి.టి.కోర్సు చేశానని చెప్పి నకిలీ సర్టిఫికెట్ సృష్టించి వచ్చిన పేషెంట్ దగ్గర అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నాడంతో ఈ అవినీతి ఉదాంతం పై సోమవారం నాడు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నేరుగా జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లుగా ఆయన తెలిపారు. ఈ అవినీతి బాగోతం పై గతంలోనే తాను నేరుగా బాపట్లజిల్లా డి ఎం అండ్ హెచ్ ఓ కు ఫిర్యాదు చేసినప్పటికీ ప్రభుత్వ చర్యలు తీసుకోలేదన్నారు. ఈ అవినీతి తతంగంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖలో పనిచేస్తున్నటువంటి రమేష్ ,శ్రీను అను ఇద్దరూ వ్యక్తులు నకిలీ వైద్యులైన కనగాల మధుబాబుకు నిత్యం సహకరిస్తూ తాను ఇచ్చిన ఫిర్యాదుపై ఎటువంటి తీసుకోకుండా క్షేత్రస్థాయి అధికారులకు మధ్య లాలూచీలు నడిపినట్లుగా పలు అనుమానాలకు దారితీస్తుందన్నారు. కావున తక్షణమే జిల్లా కలెక్టర్ స్పందించి ఇటువంటి నకిలీ వైద్యుల పై సమగ్ర దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆయన కోరారు.

## మృతుని అంత్యక్రియలకు 10,000, పదివేల రూపాయల ఆర్థిక సహాయం



పెద్ద దోర్నాల నీలగిరి వార్త అక్టోబర్ 28.

ప్రకాశం జిల్లా, పెద్ద దోర్నాల మండలంలోని, సుందరయ్య కాలనీలో,బెస్త బజారులో నివసిస్తున్న మీనిగా నాగేశ్వరరావు, బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో తీవ్ర అస్వస్థకు గురై, కర్నూల్ ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. నాగేశ్వరరావు కూలి పని ద్వారా తన కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఆకస్మికముగా మరణించడంతో భార్య రామాంజమ్మ దిక్కుతోచని స్థితిలో ఉంది.ఇద్దరు పిల్లలతో విలపిస్తున్నంతో, సేఫ్టీ డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి స్పందించి, సేఫ్టీ డైవర్స్ యూనియన్ అధ్యక్షుడు షేక్షావలి తన యూనియన్ సభ్యులతో కలిసి నాగేశ్వరావు పార్థివ దేహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించి. మృతుని భార్య రామాంజమ్మను ఓదార్చి,ధైర్యం చెప్పారు. అనంతము అంత్యక్రియల నిమిత్తము పదివేల రూపాయలను మృతుని భార్య రామాంజమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ డైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి, సర్దార్, దాసు, వీరయ్య, శివ,రాజు,విష్ణు,తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ డిఈఈని మర్యాదపూర్వకంగా కలిసిన యూఈఈయూ నాయకులు



**నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 28:**
మెదక్ జిల్లా కేంద్రంలోని విద్యుత్ శాఖ డిఈఈ ఇటీవల నూతనంగా పదవీ భాద్యతలు చేపట్టిన షేక్ చాంద్ భాషాను సోమవారం రోజు మెదక్ డివిజన్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్ లో యూఈఈయూ వర్కింగ్ ప్రెసిడెంట్ బిభానప్ప,జిల్లా అడ్వైజర్ స్వామీ,నాయకులు సురేష్,శ్రీను,నరేష్,రాజు, దశరథ్ తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ సబ్ స్టేషన్ లలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వారు డిఈఈ ని కోరారు. ఇందుకు ఆయన సానుకూలం గా స్పందించినట్లు నాయకులు వెల్లడించారు.

## ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ఫిర్యాదిదారుల నుండి ఫిర్యాదుల స్వీకరణ

### జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి



**నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 28:**
మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్.పి. డి.ఉదయ్ కుమార్ రెడ్డి ఐ.పి.ఎస్.ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిం దిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైన ది.సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదా రుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల యొక్క ఎస్ఐ,సిఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.
ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్.పి.డి.ఉదయ్ కుమార్ రెడ్డి తెలియజేశారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

## మంత్రి దామోదర్ రాజానర్సింహా చేతుల మీదుగా సి డి సి చైర్మన్‌గా నియామక పత్రం అందుకొన్న మహమ్మద్ అబ్దుల్ ముబీన్



**జహీరాబాద్ నీలగిరి వార్త 28:**
జహీరాబాద్ నియోజకవర్గం అసద్ గంజ్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మహమ్మద్ అబ్దుల్ ముబీన్ ను సి డి సి చైర్మన్ గా నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు దామోదర్ రాజా నర్సింహా చేతుల మీదుగా రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ ఎన్. గిరిధర్ రెడ్డి, జహీరాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వాల్ రెడ్డి ల సమక్షంలో మహమ్మద్ అబ్దుల్ ముబీన్ కు సి డి సి చైర్మన్ నియామక ఉత్తర్వులను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సి డి సి చైర్మన్ గా నియామక పత్రం అందుకొన్న మహమ్మద్ అబ్దుల్ ముబీన్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో సి డి సి చైర్మన్ గా అవ కాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజా నర్సింహా కు, ఐటీ మంత్రి శ్రీధర్ బాబు కు, మంత్రి కోమటి వెంకట్ రెడ్డి కు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కర్, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ ఉజ్వాల్ రెడ్డి లకు అదే విధంగా నియోజకవర్గం పరిధిలోని కాంగ్రెస్ ముఖ్య నాయకులకు, పార్టీ కార్యకర్తలకు, అభిమానులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నర్సింహా రెడ్డి, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సెట్విన్ సంస్థ అభివృద్ధికి ప్రభుత్వం అండగా ఉంటుంది

### రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**జహీరాబాద్ నీలగిరి వార్త 28:**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ సంస్థను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సోమవారం రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థ సెట్విన్ ప్రధాన కార్యాలయాన్ని మంత్రి సందర్శించారు. ఈ సందర్భంగా అధునాతన వసతులతో రూపొందించిన సంస్థ చైర్మన్ కార్యాలయాన్ని చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి తో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు, వాటి పురోగతి ఇతర అంశాలను చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ కె.వేణుగోపాల్ రావు కలిసి సమీక్షించారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ సంస్థ నిర్వహిస్తున్న శిక్షణ, ట్రాన్స్ పోర్ట్, బి ట్రేడింగ్ ద్వారా ఆదాయాన్ని సమకూర్చే విధంగా తన వంతు సహ కారం తప్పక ఉంటుందని అన్నారు. నిరుద్యోగ యువతి యువకుల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వరంగ సంస్థను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలుస్తుందని అన్నారు.
జంట నగరాల్లోని నిరుద్యోగులకు శిక్షణ అందించి ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో 1978వ సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నా రెడ్డి ఒక మంచి ఆశయంతో సెట్విన్ సంస్థను స్థాపిం






చడం జరిగిందని అన్నారు. ఎంతో గొప్ప ఆశయంతో ఏర్పాటు చేసిన ఈ సంస్థ ద్వారా నిరుద్యోగ యువతీ యువకులకు ఉపాధి,ఉద్యోగ అవకాశాల కల్పనకు కృషి చేయడం అభినందనీయమని అన్నారు. ముఖ్యంగా జంట నగరాలతో పాటు సెట్విన్ మినీ బస్సు సర్వీసులను రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలకు కూడా విస్తరించే కార్యక్రమానికి తన శాఖ పరంగా అన్ని విధాలుగా సహకారం ఉంటుందని అన్నారు. ఎలక్ట్రిక్ ఈ ఆటో సేవలను సెట్విన్ ద్వారా అందించడంతో పాటు మహిళకు ఉపాధి అవకాశాలను కల్పనకు సహకరిస్తానని అన్నారు.

**రాబోయే రెండు సంవత్సరాలలో 50 శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడమే మా లక్ష్యం...**

తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థ సెట్విన్ కేవలం జంట నగరాలకే పరిమితం కాకుండా తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు విస్తరింపచేసే సందర్భంలో త్వరలోనే జహీరాబాద్, జెడ్చెర్ల, హుస్నాబాద్, నల్గొండ, మహబూబ్ నగర్ ప్రాంతాలలో సెట్విన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించబోతున్నాం. రాబోయే రెండు సంవత్సరాలలో 50 శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసే లక్ష్యంగా ముందుకు సాగుతామని, ప్రతి ఏటా కనీసం 25 వేల మంది నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ అందించి వారికి ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతో మేము పని చేస్తున్నాము. సెట్విన్ అకౌంట్స్ ఆఫీసర్ సురేష్ బాబు, మేనేజర్ అబ్దుల్ మొయిజ్, సెట్విన్ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ భవాని కూచిపూడి నర్తనశాల సమిష్టిగా నిర్వహించిన నాట్య ప్రదర్శన

**నీలగిరి దినపత్రిక జిన్నారం :**
సంగారెడ్డి జిల్లా బీరంగూడెం మల్లికార్జున స్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ శ్రీ భవాని కూచిపూడి నర్తనశాల సమిష్టిగా ప్రపంచ కూచిపూడి నాట్య దినోత్సవం 2024 సంవత్సరం పురస్కరించుకొని భారత సాంప్రదాయ నాట్యాన్ని చిన్నారుల చేత ప్రదర్శన నిర్వహించి ప్రతిభ సాధించినటువంటి చిన్నారులకు భారత్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డును ముఖ్య అతిథులు మెదక్ పార్లమెంటు సభ్యులు రఘునందన్ రావు, ప్రముఖ జ్యోతిష్య శాస్త్ర నిపుణులు: దైవజ్ఞ శర్మ , సంగారెడ్డి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు: గోదావరి అంజిరెడ్డి, సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళ జిల్లా అధ్యక్షురాలు: కాటసుధా శ్రీనివాస్ గౌడ్, భారత్ బుక్ ఆఫ్ రికార్డ్ జాతీయ కోఆర్డినేటర్: కె.వి. రమణారావు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ఎడ్ల రమేష్, దళితరత్న డా. ఏర్పుల శ్రీనివాస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకుల చేతుల మీదుగా నాట్య ప్రదర్శన చేసిన చిన్నారులకు భారత్ బుక్ ఆఫ్ రికార్డ్ అవార్డును ప్రధానం చేసి ఘనంగా సన్మానించడం జరిగింది.చిన్నారులకు నాట్యంలో ప్రతిభను సాధించుటకు మెలకువలు నేర్పి సమాజానికి పరిచయం చేసిన నాట్య గురువులను కూడా వేదిక పైన ఘనంగా సన్మానించడం జరిగింది,
ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్యేశించి మెదక్ పార్లమెంట్ సభ్యులు ప్రముఖ న్యాయవాది: మాధవినేని రఘునందన్ రావు మాట్లాడుతూ... భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను చిన్ననాటి నుండే చిన్నారులకు నేర్పుతూ చిన్నారుల యొక్క ప్రతిభను సమాజంలో గొప్ప పేరు ప్రతిష్టలు తీసుకోచే విధంగా సంపూర్ణ సహకార అందిస్తున్నందుకు గాను వారు కన్న తల్లిదండ్రులకు, తమ తమ గురువులకు ఈ సందర్భంగా ఈ వేదిక ద్వారా అభినందిస్తున్నాను అన్నారు, ఈ చిన్నారులే నాట్య మయూరి లుగా ఉన్నత శిఖరాలకు ఎదగాలని మరెన్నో వరల్డ్ రికార్డులలో స్థానము సంపాదించాలని భారతదేశ కీర్తిని సాధించాలని చిన్నారులకు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.
విశిష్ట అతిథిగా విచ్చేసినటువంటి ప్రముఖ జ్యోతిష్య శాస్త్ర నిపుణులు దైవజ్ఞ శర్మ, భారత్ బుక్ ఆఫ్ రికార్డు అధినేత మోహన్ రావు, అతిథులుగా విచ్చేసినటువంటి: భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు: గోదావరి అంజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మహిళ సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు: కాటా సుధా శ్రీనివాస్ గౌడ్, దళిత రత్న డా,, ఏర్పుల శ్రీనివాస్ అంతర్జాతీయ డా.బి.ఆర్ అంబేద్కర్ సేవా పురస్కార్, వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అవార్డు గ్రహీత, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ప్రముఖ సామాజిక సంఘ సేవాకులు: ఎడ్ల రమేష్, ఈ కార్యక్రమాన్ని ఉద్యేశించి సమిష్టిగా మాట్లాడుతూ... సంగారెడ్డి జిల్లాలో ప్రతిష్టాత్మకంగా 180 మంది చిన్నారులు నాట్య ప్రదర్శన చేసి భారత్ బుక్ ఆఫ్ రికార్డ్ లో స్థానం సాధించడం ఈ జిల్లా వాసులుగా మేము గర్వపడుతున్నాము అన్నారు, మొట్టమొదటిసారిగా ఇంత పెద్ద ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి రాష్ట్ర నలుమూలల పేరు ప్రతిష్టలు వచ్చే విధంగా లంబోదర కల్చరల్ అకాడమీ, భవాని కూచిపూడి నర్తనశాల ద్వారా నాట్య విజ్ఞాన్ డా. కళ అశోక్ నక్క సంస్థ నిర్వాహకులు, నాట్యం మయూరి కే. భవాని మీ ఇరువురిని ప్రతిష్టాత్మకంగా ఘనంగా సన్మానించి అభినందిస్తూ ప్రశంసలు కురిపించడం జరిగింది.అవార్డు అందుకున్న చిన్నారులు నాట్య గురువులు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ కార్యక్రమానికి విచ్చేసినటువంటి ప్రముఖులకు సంతోషంతో నమస్సుమాంజలు తెలపడం జరిగింది.



ఈ కార్యక్రమంలో అతిథులుగా: దళిత రత్న కాసాల అంబదాస్ రాష్ట్ర నిర్మాణ కార్యదర్శి ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ తెలంగాణ రాష్ట్ర నాయకులు, ఆనంద్ కృష్ణ రెడ్డి ప్రముఖ సామాజిక సంఘ సేవకులు భారతీయ జనతా పార్టీ నాయకులు, శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్, దేవాలయ ఈవో, స్థానిక కౌన్సిలర్స్, ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేయడం జరిగింది.
శ్రీ లంబోదర కల్చరల్ అకాడమీ అధినేత నాట్య విజ్ఞాన్ డాక్టర్ కళా అశోక్ నక్క, శ్రీ భవాని కూచిపూడి నర్తన శాల అదియేత్రి కే.భవాని ఇరువురు మాట్లాడుతూ... ఈ కార్యక్రమానికి పిలవగానే విచ్చేసినటువంటి ప్రముఖులకు మా పిల్లలు ప్రదర్శిస్తున్నటువంటి నాట్యాన్ని సమాజానికి పరిచయం చేయడం కోసం విచ్చేసినటువంటి టీవీ చానల్స్ ప్రతినిధులకు, యూట్యూబ్ ఛానల్స్ ప్రతినిధులకు, తెలుగు దినపత్రిక పాత్రికేయులకు నాట్య గురువులకు ఇక్కడ విచ్చేసిన టువంటి చిన్నారి తల్లిదండ్రులకు, అభిమానులకు పేరుపేరునా అభినందనలు తెలుపుతూ కార్యక్రమాన్ని ముగించినారు.

## నేటి పోటీప్రపంచంలో విశ్లేషనాత్మక విద్య అవసరం

### మెదక్ డిగ్రీ కళాశాలలో గణిత శాస్త్ర కార్యశాల
### ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్ వేణు

**నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 28:**

మెదక్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నేటి పోటీప్రపంచంలో విశ్లేషనాత్మక విద్య ఎంతో అవసరమని ఓయూ రిటైర్డ్ ప్రొఫెసర్ గోవర్ధన్ అసోసియేట్ ప్రొఫెసర్ వేణు లు విద్యార్థులకు సూచించా రు.సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల గణిత శాస్త్ర విభాగం,ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో ఒకరోజు గణిత కార్యశాలను నిర్వహించారు. ఈ కార్యశాలలో రియల్ ఎనాలసిస్ అంశముపై నిర్వహించినట్టు డాక్టర్ హుస్సేన్ తెలిపారు.
రిసోర్స్ పర్సన్లుగా హాజరైన రిటైర్డ్ ప్రొఫెసర్లు గోవర్ధన్, వేణులు మాట్లాడు తూ విద్యార్థులకు గణితంలో అనుసరిం చవలసిన మెళకువలను ఎప్పటికప్పుడు నేర్చుకోవాలన్నారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు మంచి విశ్లేషణాత్మక




జ్ఞానం అవసరమని అన్నారు.విద్యార్థులు కాలానుగుణంగా వస్తున్న మార్పులను సుని శితంగా గమనిస్తూ, మార్పులకు అనుగుణంగా కొత్త కొత్త విషయాలను తెలుసుకోవడానికి ఆసక్తిని కలిగి ఉండాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి విద్యార్థులకు సందేశం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గణిత శాస్త్ర అధ్యాపకులు వెంకటేశ్వర్లు, పశు పతి శర్మ,ట్రైబల్ వెల్ఫేర్ కళాశాల అధ్యాపకురాలు హరిప్రియ విద్యార్థులు పాల్గొన్నారు.

## పశుగణన కార్యక్రమానికి సహకారం అందించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి:అక్టోబర్ 28:**
మెదక్ జిల్లాలో పశుగణన కార్యక్రమంపై సమగ్ర సమాచారాన్ని అందించి పశుసంవర్ధక శాఖ అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. 21వ అఖిలభారత పశుగణన పోస్టర్ను జిల్లా పశు వైద్య,పశు సం వర్ధకశాఖ ఆధ్వర్యంలో సోమవారం సంబంధిత శాఖ అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 25 వ తేదీ నుండి ఫిబ్రవరి 28 వ తేదీ వరకు భారతదేశ వ్యాప్తంగా నిర్వహించే అఖిల భారత పశుగణన కార్యక్రమం ద్వారా ఇంటింటికి వచ్చే ఎన్యూమ రేటర్స్‌కు సహకరించి పశుగణన సమగ్ర సమాచారాన్ని అందించాలన్నారు.రాబోయే కాలంలో రాష్ట్ర వ్యాప్తంగా పశు అభివృద్ధికై చేపడుతున్న వివిధ పథకాల ద్వారా వ్యాధి నిరోధక టీకాలు, మందులు వంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహించే సదుపాయం కల్పించబడుతుం దన్నారు. పశుగణన సమాచారం సేకరణ కొరకు మెదక్ జిల్లాలో 21 డాక్టర్లు, ఉండగా 81 మంది సూపర్వైజ ర్లతో పాటు జిల్లా నోడల్ అధికారి,పశుగణన సర్వేలో పాల్గొం టున్నందున పశు పెంపకం దారులు అధికారులకు సహ




కరించి సమగ్ర సమాచారం అందించి కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని కలెక్టర్ కోరారు.పశు సంపద ఉత్పత్తి గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం లక్ష్యంగా పశుదరణ కార్యక్రమాన్ని పశు సంరక్షణ శాఖ చర్యలు తీసుకుంటుందని తెలిపారు.పాడి పశువులు గొర్రెలు మేకలు,కోళ్లు పక్షులు తదితర 16 జాతులు వివరాలు మరియు వాటి జాతి లింగం వయసు వివరాలు ఆరా తీసి వివరాలను ప్రత్యేక యాప్‌లో భారత్ పశుదాన్ యందు నమోదు చేస్తారని చెప్పారు.పశు వులు సంపదలతో పాటు రైతు పేరు ఇంటి నెంబర్ ఫోన్ నెంబర్ డిజిటలైజేషన్ ద్వారా పోర్టల్లో నమోదు చేస్తారని తెలిపారు.సర్వే చేపట్టిన ఇంటికి గుర్తుగా ఒక స్టిక్కర్ అతికించడం జరుగుతుంది అన్నారు.అదరపు కలెక్టర్ వెంకటేశ్వర్లు,జిల్లా పశు వైద్య,పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటయ్య మండల పశువైద్యాధికారి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకి ప్రాధాన్యం.. 86 దరఖాస్తుల స్వీకరణ

**నీలగిరి వార్త:మెదక్ జిల్లా ప్రతినిధి: అక్టోబర్ 28:**
మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గ్రీవెన్స్‌లో భాగంగా అర్జీదారులు సమర్పించిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వర పరిష్కార చర్యలు చూపాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.సోమవారం రోజు ప్రజావాణి కార్యక్రమాన్ని పురస్కరించు కొని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లతో కలిసి జిల్లా కలెక్టర్ ప్రజల నుండి వినతులను స్వీకరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ వివిధ సమస్యల పరిష్కారం కోసం ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను అధికారులు సాధ్యమైనంత త్వరగా పరిశీలించి తమ పరిధిలో ఉంటే వెంటనే పరిష్కరించా లని,లేనిపక్షంలో వారికి తగిన సూచనలు ఇవ్వాల్సిందిగా అధికారులకు సూచించారు. ధరణి సమస్యలు-30,డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు-14, పింఛన్లు-



02, ఎంప్లాయ్మెంట్- 01,రుణమాఫీ-03 ఇతర సమస్యలు 36 మొత్తం-86 దరఖాస్తుల స్వీకరించినట్లు తెలిపారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అర్షద్ జమా పటేల్



**జహీరాబాద్ నీలగిరి వార్త 28:**
మొగడంపల్లి మండలం మాడ్గి గ్రామ మాజీ సర్పంచ్ ప్రతినిధి మహమ్మద్ అర్షద్ జమా పటేల్ సోమవారం రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, తెలంగాణ రాష్ట్ర సెట్విన్ చైర్మన్ ఎన్.గిరిధర్ రెడ్డి లతో హైదరాబాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మంత్రి పొన్నం ప్రభాకర్, సెట్విన్ చైర్మన్ గిరిధర్ రెడ్డి లను శాలువా పూల మాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ అర్షద్ జమా పటేల్ తో పాటు మహ్మద్ గౌసుద్దీన్ బాబా పటేల్, మైనార్టీ సెల్ సంగారెడ్డి ప్రధాన కార్యదర్శి, మహమ్మద్ ఇబ్రహీం ఇప్పేపల్లి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ధన్వంతరి కులదైవమైన శ్రీ వైద్యు నారాయణ జయంతి ఉత్సవాలు

**జహీరాబాద్ నీలగిరి వార్త 28:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణములో సోమవారం రోజు తెలంగాణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సురేష్ నాయి, జిల్లా కమిటీ సభ్యులు, నాయిబ్రాహ్మణ సోదరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకొనే ధన్వంతరి కుల దైవమైన శ్రీ వైద్యు నారాయణ జయంతి ఉత్సవాలు నేడు అనగా 29వ అక్టోబర్ (మంగళవారం) ఉన్నందున ప్రతి సంవత్సరం మాదిరిగానే శ్రీ వైద్యు నారాయణ జయంతి ఉత్సవాలు జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వ హించాలని నాయి బ్రాహ్మణ సోదరులకు సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సురేష్ నాయి కోరారు.



# దేవరకొండ గిరిజన బాలికల పాఠశాల కళాశాలలో పార్ట్ టైం మహిళ ఉద్యోగులకు దరఖాస్తు

**కళాశాల పాఠశాల పార్ట్ టైం ఉద్యోగానికి చివరి తేదీ ఈనెల**

**చివరి తేదీ 30**

**దరఖాస్తులు కళాశాలలో అందించాలి**




దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని గిరిజన బాలికల పాఠశాల కళాశాలలో పార్ట్ టైం బోధనకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ కళ్యాణి తెలిపారు. పాఠశాల లో టీజీటీ ఇంగ్లీష్ 1, బాటని 1, టీజీటీ సోషల్ 1, జే .యల్ ఇంగ్లీష్ 1, ఆంగ్ల మాధ్యమంలో బోధించేందుకు పార్ట్ టైం అర్హులైన మహిళ అభ్యర్థులు ఈనెల 30వ తేదీలోగా దరఖాస్తు కోవాలని పాఠశాల ప్రిన్సిపాల్ ఎస్ కళ్యాణి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డిగ్రీలో 55% బీఈడీ లో 50% మార్కులు కలిగి ఉండి టెట్ అర్హత కలిగిన మహిళ అభ్యర్థులు పాఠశాల యందు బోధించేందుకు దరఖాస్తును కోరుతున్నట్లు తెలిపారు. మరియు ఎమ్మెస్సీ బాటని ఎమ్మే ఇంగ్లీష్ 50 శాతం మార్కులతో పీజీ అందు అర్హత కలిగిన మహిళ అభ్యర్థులతో ఇదే కాలేజీ నందు బోధించేందుకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు.

# అండర్ 14 బాలుర విభాగంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా రాష్ట్రస్థాయిలో ఎంపికైన విద్యార్థి

**వాలీబాల్ 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వాలీబాల్ 14 బాలుర విభాగంలో ఎంపిక**

**మొదటి బహుమతి సాధించి మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థి నేనావత్ సచిన్**

**క్రీడల్లో విద్యార్థులు రాణించాలి**

**గిరిజన విద్యార్థులకు క్రీడల్లో మంచి భవిష్యత్తు**

**విద్యతోపాటు క్రీడల్లో ప్రతిభ కనపరుస్తున్న ముదిగొండ హైస్కూల్ విద్యార్థులు**

**అభినందించిన ఫిజికల్ డైరెక్టర్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు**





దేవరకొండ నీలగిరి వార్త

ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌లో భాగంగా వాలీబాల్ క్రీడాంశంలో అండర్ 14 బాలుర విభాగం సెలక్షన్లు సోమవారం నల్లగొండ మేకల అభినవ్ స్టేడియంలో సెలక్షన్లను నిర్వహించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాల టోర్నమెంట్ సెలక్షన్ లో దేవరకొండ మండలంలోని ముదిగొండ హై స్కూల్ విద్యనభ్యసిస్తున్న గిరిజన విద్యార్థి నేనావత్ సచిన్ మంచి ప్రతిభ కనబరిచి మొదటి బహుమతిని సాధించి తెలంగాణ రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగిందని పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ రంగా నాయక్ సలహాలు సూచనలు క్రీడా నైపుణ్యాన్ని అందిపుచ్చుకొని రాష్ట్రస్థాయికి ఎన్నిక కావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి సచిన్ మాట్లాడుతూ తనకు ఎంతగానో ముందుండి నడిపించిన ఫిజికల్ డైరెక్టర్ కు తమ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేసినట్లు తెలిపారు. సచిన్ ఎన్నిక పట్ల ఫిజికల్ డైరెక్టర్ ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని అభినందించారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మార్పీఎస్ ,ఎం. ఎస్.పి. జిల్లా నాయకులు

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 28



మునగాల: మండల పరిధిలోని కలకోవ గ్రామానికి చెందిన చిర్ర గురవయ్య, దుర్గమ్మ ల కుమారుడు చిర్రా అంజయ్య, శిరీష,ల వివాహం మునగాల మండలం బరాఖాత్ గూడెం, లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ నందు, పాస్టర్ బూరుగడ్డ సామెల్ పీటర్ ఆధ్వర్యంలో పరిశుద్ధవివాహము నిర్వహించారు, ఈకార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ %డ% ఎం.ఎస్.పి. అనుబంధ సంఘాలనాయకులు మహజన సోషలిస్ట్ పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి కొత్తపల్లి అంజయ్య మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లాప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, ఎం.ఎస్.పి. మునగాల మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీనివాస్,లు హాజరై వధూవరులను ఆశీర్వదించారు, ఈకార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు గద్దల అశోక్ మాదిగ, పాతకోట్ల విక్రం మాదిగ, తదితరులు పాల్గొన్నారు.

# డయేరియా పూర్తిగా తగ్గేంతవరకు అప్రమత్తంగా వుండాలి

**చింతలపాలెంలో డిఎంహెచ్ వొ డాక్టర్ కోట**





**చలం పర్యటన**

నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలం మల్లారెడ్డి గూడెంలో గత కొద్ది రోజుల నుండి నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును జిల్లా వైద్యాధికారి డాక్టర్ కోటాచలం సోమవారం నాడు సందర్శించారు ఔషధముల గదిని తనిఖీ చేసి మందులను పరిశీలించారు క్యాంపుకు అవసరమైన టువంటి మందులు ఉన్నాయా మందులు ఎంతవరకు విని యోగిస్తున్నారని పరిశీలించారు. రోగులకు అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందిస్తున్నారా లేద అని ఆరా తీశారు. మల్లారెడ్డిగూడెంలో నీళ్ల విరోచనాలతో బాధపడుతున్న వారందరికీ గత కొద్ది కాలంగా చికిత్స అందించడానికి ప్రత్యేకమైన యూనిట్ నిర్వహిస్తునందున డయేరియాతో బాధపడుతున్న వారి సంఖ్య తగ్గుముఖం పట్టినట్లు గుర్తించారు. ప్రస్తుతం డయేరియా కేసులు నమోదు కాలేదని నిర్ధారించారు. వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని క్యాంపును ఇంకా కొంతకాలం వరకు కొనసాగించాలని సూచించారు. హుజూర్ నగర్ లోని ఏరియా హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించి డయాలసిస్ చికిత్స పొందుతున్నటువంటి వారిని చికిత్స మందులు పొందుతున్న విధానం ఆరోగ్య సిబ్బంది యొక్క నిర్వహణ సేవలు గురించి రోగులను అడిగి తెలుసుకున్నారు. మెడికల్ క్యాంపు లో విధులు నిర్వహిస్తున్న ఆశా వర్కర్స్, సిస్టర్స్ డాక్టర్స్ తో సమీక్ష నిర్వహించి తగిన సలహాలు సూచనలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నజియా తబస్సు సర్వేలెన్సు అధికారి, డాక్టర్ శ్రీశైలం, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డివిజన్ స్థాయి సమావేశం

**ప్రైవేటు బ్యాంకులకు దీటుగా కోపరేటివ్ బ్యాంక్ సేవలు**

**దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్**

**ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీబీసీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి**





దేవరకొండ నీలగిరి వార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కోపరేటివ్ సొసైటీలను బలోపేతం చేస్తూ రైతులకు రుణాలు అందించడంలో ప్రైవేటు బ్యాంకులతో పోటీపడి సేవలందిస్తున్నారని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ డిసిబిసి ఉమ్మడి నల్గొండ జిల్లా చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నలగొండ జిల్లా స్థాయి సహకార బ్యాంకు డివిజన్ స్థాయి సమావేశం స్థానిక పి పి ఆర్ ఫంక్షన్ లో కోపరేటివ్ సొసైటీల సీఈవో లు బ్యాంక్ మేనేజర్లతో సోమవారం జరిగింది .ఈ కార్యక్రమానికి దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీబీసీ చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ డివిజన్ స్థాయిలో రైతు రుణాలను త్వరితగతిన అందించేందుకు బ్యాంకు అధికారులు సంసిద్ధంగా ఉండాలని తెలిపారు .రైతులకు బ్యాంకులపై నమ్మకం కల్పించే విధంగా ప్రతి సీజన్లో రుణాలు అందించాలని తెలిపారు. కోపరేటివ్ సి ఈ ఓ లు సొసైటీల అభివృద్ధి కోసం చైర్మన్ ల తో కలిసి పని చేయాలని తెలిపారు. దేవరకొండ కొండమల్లేపల్లి దిండి గుర్రంపుడ్ పీఏపల్లి సొసైటీలు బ్యాంకులతో పాటు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. రైతుల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ 2 లక్షల రుణమాఫీ అందించి దేశంలోనే తెలంగాణను మొట్టమొదటి రాష్ట్రంగా తీర్చిదిద్దారని తెలిపారు. ఈ సందర్భంగా కోపరేటివ్ సొసైటీల చైర్మన్లు కోపరేటివ్ దేవరకొండ బ్యాంకు మేనేజర్ నెహ్రూ జ్యోతి, చైర్మన్లు కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. మేనేజర్ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాధవ రెడ్డి, దొంతం సంజీవ రెడ్డిపిఏసిఎస్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, జాల నర్సింహా రెడ్డి, జిల్లా డైరెక్టర్ పల్ల ప్రవీణ్ రెడ్డి, మాధవరెడ్డి సంజీవరెడ్డి, మైఖేల్ బోస్, డి సి ఓ పత్య నాయక్ , బ్యాంకు మేనేజర్లు, రజిత, సయ్యద్ ఖాదర్ పాషా, ఉదయ్, భరత్ సూపర్వైజర్ ప్రవీణ్, బాలు హరి,యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు,కిన్నెర హరికృష్ణ, సహకార బ్యాంకు అధికారులు డి సి ఈవో శంకర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# కోపరేటివ్ బ్యాంకును సందర్శించిన డిసిబిసి చైర్మన్ ఎమ్మెల్యే

**బ్యాంకు మరమ్మతుల కోసం నిధులు మంజూరు చేస్తా**

**ఖాతాదారులకు సేవలు అందించాలి**

**మౌలిక సదుపాయాలను మెరుగుపరచుకోవాలి**

**ప్రైవేటు బ్యాంకులకు దీటుగా కోపరేటివ్ బ్యాంక్**

**బ్యాంకును సందర్శించిన చైర్మన్ ఎమ్మెల్యే**

**నిధులు మంజూరుకు అనుమతులు**

**చైర్మన్, ఎమ్మెల్యే ను సన్మానించిన బ్యాంక్ మేనేజర్ కే నెహ్రూ జ్యోతి**



దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణంలోని కోపరేటివ్ బ్యాంక్ భవనాన్ని నూతన మరమ్మతులను చేసుకోవడం కోసం నిధులకు సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలు పంపాలని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిబిసి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. సోమవారం దేవరకొండలో జరిగిన సహకార బ్యాంక్ డివిజన్ స్థాయి సమావేశానికి హాజరైన అనంతరం బ్యాంక్ మేనేజర్ ఎన్ నెహ్రూ జ్యోతి ఆహ్వానం మేరకు డి సి బి సి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి తో దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్ తో కలిసి కోపరేటివ్ బ్యాంకు ను సందర్శించారు. ఈ సందర్భంగా డి సి బి సి చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి బ్యాంకు నూతన మరమ్మతులను చేపట్టాలని అందుకోసం నిధుల అంచనాలను వెంటనే పంపించాలని అందుకు నిధులు మంజూరు చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా మేనేజర్ కృతజ్ఞతలు తెలియజేశారు.

# దేవరకొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో మారకద్రవ్యాలపై అవగాహన



**పోస్టర్ విడుదల**



దేవరకొండ నీలగిరి వార్త

మాదకద్రవ్యాల వాడకంతో యువత జీవితాలను చిత్తు చేసుకుంటూ బంగారు భవిష్యత్తు బుగ్గిపాలు చేసుకోవద్దని దేవరకొండ ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ శ్రీధర్ అన్నారు. సోమవారం కళాశాలలో మారకద్రవ్యాల పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి పోస్టర్ను విడుదల చేశారు ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ అధ్యాపకులు మాట్లాడుతూ ప్రస్తుతం దేశ వ్యాప్తంగా మాదకద్రవ్యాల వాడకం పెరిగిపోయిందని దీంతో యువత అటు తల్లిదండ్రులకు ఇటు సమాజానికే చెడ్డ పేరు తీసుకొస్తున్నారని తెలుపుతూ అందుకే దీన్ని సంపూర్ణంగా నిర్మూలించడం కోసం నడుం బిగించాల్సినటువంటి అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. మాదకద్రవ్యాల నిర్మూలన కోసం ప్రభుత్వాలు కఠిన చర్యలు చేపడుతునా ్నయని మాదకద్రవ్యాలలో దొరికిపోయిన యువతకు జైలు జీవితాలు ఊసలు లెక్కపెట్టే పరిస్థితి ఉంటుందని అటువైపు వెళ్ళకుండా భవిష్యత్తు కోసం విద్యార్థులు మంచి మార్గాలు ఎంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు సర్వయ్య , భాస్కర్, రమాదేవి, రూప, సుచరిత, స్వప్న, జకేర తదితరులు పాల్గొన్నారు.

# దేవరకొండ మున్సిపల్ కమిషనర్‌గా వై. సుదర్శన్

**ఆహ్వానం పలికి శాలువతో సన్మానించిన ఇంజనీర్ మున్సిపల్ సిబ్బంది**

**దేవరకొండ పురపాలక అభివృద్ధికి చైర్మన్ పాలకమండలితో కలిసి పనిచేస్తా కమిషనర్**





దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణ మున్సిపల్ కమిషనర్‌గా నూతనంగా విచ్చేసిన వై. సుదర్శన్‌ను కార్యాలయ అధికారులు సిబ్బంది ఘన స్వాగతం పలికి శాలువాతో సన్మానించారు ఇక్కడ పని చేసిన భాస్కర్ రెడ్డి బదిలీపై వెళ్లడంతో సుదర్శన్ నూతనంగా సోమవారం కమీషనర్‌గా బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ అసిస్టెంట్ ఇంజనీర్ రాజు కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ చైర్మన్ కౌన్సిలర్లతో కలిసి పట్టణాభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు .

# తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు ప్రారంభం

**తెలుగుదేశం పార్టీ మునగాల మండలమాజీఅధ్యక్షుడు నాదెండ్ల గోపాలరావు పిలుపు**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 28



తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వాల నమోదు మరియు పాత సభ్యత్వాల పునరుద్ధరణ 27వ తారీకు నుండి ప్రారంభమైనవి ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ కార్యాలయాల్లో నమోదు ప్రక్రియ ప్రారంభించారు కావున మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు శ్రేయోభిలాషులు విరివిగా సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు నాదెళ్ల గోపాలరావు పిలుపునిచ్చారు ఈ సభ్యత్వ నమోదు 2024 -2026 రెండు సంవత్సరాల కాల వ్యవధితో ఉంటుంది ఈ రెండు సంవత్సరాల కాలంలో ఆ వ్యక్తికి ఐదు లక్షల జీవిత బీమా వర్తిస్తుంది అని సభ్యత్వ రుసుము ఈ రెండు సంవత్సరాల కలిపి ₹100 మాత్రమే అని కావున అందరూ సభ్యత్వం చేరి జీవిత బీమాను పొందే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు దానికిగాను ఎవరైనా చేరాలనుకుంటే 9948248468 కి ఫోన్ చేసి వివరాలను తెలుసుకోవలసిందిగా ఆయన తెలియజేశారు.

# ఒకటే పోలీస్ శాఖ విధానం అమలు చేయాలి

**సామాజిక ఉద్యమకారుడు డాక్టర్. వేమూరి సత్యనారాయణ**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 28



మునగాల:నిబద్ధతకు మారుపేరుగా నిలుస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థలు అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కల్పిస్తూ ఆదర్శప్రాయంగా నిలిచే పోలీస్ శాఖ వ్యవస్థలో పోలీసుల హక్కులను కాపాడవలసిన బాధ్యతను ప్రస్తుత ప్రజా ప్రభుత్వం తీసుకోవాలని సామాజిక ఉద్యమకారుడు వేమూరి సత్యనారాయణ డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసిన ఆయన మాట్లాడుతూ,గతవారం రోజులుగా ప్రత్యేక పోలీస్ బెటాలియన్లకు చెందిన పోలీసుల కుటుంబ సభ్యులు వారి న్యాయమైన డిమాండ్లను పరిశీలించాలని పిల్ల పాపలతో నిరసనలు తెలపడం విచారకరమనిఅన్నారు.తక్షణమే వివిధ బెటాలియన్లలో విధులు నిర్వహిస్తూ న్యాయపరమైన వారి హక్కుల కోసం ప్రశ్నిస్తున్న పోలీసులపై తక్షణమే సస్పెన్షన్ ఉత్తర్వులను వెనక్కు తీసుకొని రాష్ట్రంలో శాంతిభద్రతలను సాధారణ పరిస్థితికి తీసుకురావాలని ప్రజాప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ల జాబితాకొరకు ఉపాధ్యాయులు అందరూ దరఖాస్తు చేసుకోవాలి

**"తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు"**

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 28



మునగాల: మండల కేంద్రంలో స్థానిక తహసిల్దార్ కార్యాల యంలో ఎమ్మెల్సీ ఓటర్ల దరఖాస్తు,ను మండలంలో ఉన్న అందరూ టీచర్లు నమోదు చేసుకోవాలని, తహసిల్దార్ వలిగొండ ఆంజనేయులు, సమావేశంలో కోరారు, ఈ సమావేశానికి మండలంలో ఉన్న అన్నిపాఠశాలల ప్రధానోపాధ్యాయులు హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మునగాల మండల ఎంఈఓ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# గోవు యొక్క ప్రాముఖ్యత వివరించిన విద్యావేత్త.. గోగూరి నాగేందర్ రెడ్డి

### శ్రీ రాజరాజేశ్వర సంస్కృత విద్య సంస్థలో విద్యార్థులకు అవగాహన



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

శ్రీరాజరాజేశ్వర సంస్కృత కళాశాలాలో రాజన్న సిరిసిల్ల చెందిన ప్రముఖ ఆధ్యాత్మిక విద్య వేత్త గోగురి నరేందర్ రెడ్డి భారత దేశంలో గోవు యొక్క ప్రయోజనాలు గురించి సంస్కృత కళాశాలలో విద్యార్థలకు అవగాహన కల్పించారు గోవు యొక్క పాల గురించి ప్రత్యేకంగా తెలిపారు పాలలో పెరుగులో నెయ్యిలో మూత్రంలో రకరకాల ఔషధ గుణం కలిగి ఉన్నవి అవి వాడడం వలన మానవుల శరీరం రోగనిరోధక శక్తి పెరిగి అనేక వ్యాధులు దరిచేరకుండా ఉంటాయని గోవును భారత దేశంలో దేవతగా కొలుస్తారని గోవును గోమాతగా అంటాము అని దేవతలాగా పూజిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డా ఆవుల మల్లారెడ్డి వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి పర్యవేక్షకులు శ్రీనివాస శర్మ ఉపన్యాసకులు చందా ప్రకాష్ భక్తార్ అనిత డాక్టర్ తిరుపతి భక్తర్ రామకృష్ణ గౌడ్ అధ్యాపకులు నాగజ్యోతి నాగరాజు శ్రీకాంత్ శర్మ రవి శ్రీలత సుమలత సిహెచ్ తిరుపతి, ఏం శిరీష తదితరులు శ్రీ రాజరాజేశ్వర సంస్కృత పాఠశాల కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో ఇద్దరు వ్యక్తులకు 18 నెలల కారాగార జైలు శిక్ష

### ప్రథమశ్రేణి న్యాయమూర్తి జ్యోతిర్మయి తీర్పు వెల్లడి..

### వేములవాడ పట్టణ సి.ఐ వీర ప్రసాద్



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం గ్రామంలో ఎల్లమ్మ దేవాలయంలో సంఘ ప్రణయ్ మరియు షైక్ సోహెల్ అనే ఇద్దరు వ్యక్తులు దొంగతనికి పాల్పడగా రుద్రవరం గ్రామ సర్పంచ్ ఊరడి రాంరెడ్డి పిర్యాదు మేరకు తేది.07-02-2023 రోజున వేములవాడ పట్టణ పోలీస్ వారు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కి తరలించడం జరిగింది. విచారణ అనంతరం విచారణ అధికారి చెప్పు వెంకట్ రాజాం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా సిఎంఎస్ ఎస్ ఐ రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ సురేష్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టారు. ప్రాసిక్యూషన్ తరుపున విక్రాంత్ కేసు వాదించగా పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి జ్యోతిర్మయి నేరస్తులకు సంఘ ప్రణయ షైక్ సోహెల్ లకు 18 నెలల కారాగార జైలు శిక్ష విదించినట్లు వేములవాడ పట్టణ సిఐ తెలిపారు.

# ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను పరిశీలించి చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చే అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పెండింగ్ లో ఉన్న వాటిని పరిశీలించి చర్యలు తీసుకోవాలని, వాటికి సమాధానాలు ఆయా అర్జీదారునికి తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. గత వారం వరకు 18,360 అర్జీలు రాగా, వాటిని పరిశీలించి 17,752 అర్జీలను ఆయా శాఖల అధికారులు పరిష్కరించారని, 608 పెండింగులో ఉన్నాయని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జడ్పీ సి.ఈ. ఒ. చందర్, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రావు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఫిర్యాదు ఇద్దామని వెళ్తే కించపరిచిన జిల్లా కలెక్టర్

### కలెక్టరేట్ డోర్ కు వినతి పత్రం

### వినూత్న నిరసన తెలిపిన సిపిఎం నాయకులు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త :



కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేయడానికి సిపిఎం నాయకులు వెళ్ళినప్పుడు మెట్ల మీద నుండి కిందకు దింపి దూరం ఉండి మాట్లాడాలి దగ్గరికి రావద్దు నాకు అనొద్దు అని కామారెడ్డి జిల్లా కలెక్టర్ అవమానకరంగా మాట్లాడి కించపరిచారని దానికి నిరసనగా కలెక్టరేట్ డోర్ కి వినతిపత్రం ఇచ్చామని సిపిఎం జిల్లా కార్యదర్శి కె. చంద్రశేఖర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో రెగ్యులర్గా లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయని ఇప్పటికే వాటిపై అనేకసార్లు ఆసుపత్రి మీద చర్యలు తీసుకుంటున్నామని చెప్తూనే మళ్లీ ఆస్పత్రులు రీఓపెన్ కావడం ఏందని ప్రశ్నించారు. ఆస్పత్రికి అండగా అధికారులు పనిచేస్తున్నారని ఆరోపించారు. దీని విషయమై కలెక్టర్ కి వినతి పత్రం ఇద్దామంటే దగ్గరికి రావద్దు దూరం ఉండే మాట్లాడండి అని వివక్ష చూపినట్లు ఆయన ప్రవర్తించడం ప్రజావాణి కొచ్చే ప్రజల పట్ల ఆయన ప్రవర్తన సరిగ్గా లేదని రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కలెక్టర్ మీద విచారణకు ఆదేశించాలని కోరుతున్నామని అన్నారు. అదేవిధంగా వెంటనే లింగ నిర్ధారణ పరీక్షలకు ప్రోత్సాహం ఇస్తూ పరీక్షలు చేస్తున్న అన్ని ఆసుపత్రులపై విచారణలు జరిపి వెంటనే కఠిన చర్యలు తీసుకొని వారి యొక్క లైసెన్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు లేనియెడల సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వెంకట గౌడ్ పాల్గొన్నారు.

# ప్రభుత్వం మీడియా పాలసీని తీసుకురావాలి

### ఎన్ యు జె ఐ జాతీయ ఉపాధ్యక్షులు పురుషోత్తం నారగౌని





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ప్రభుత్వం మీడియా పాలసీని తీసుకురావాలని నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ (ఇండియా) ఎన్ యు జె ఐ జాతీయ ఉపాధ్యక్షులు పురుషోత్తం నారగౌని డిమాండ్ చేశారు. సోమవారం వేములవాడ లోని మొదటి బైపాస్ రోడ్ లోని ఇండియా టీవీ కార్యాలయంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్ జేయు) రాజన్న సిరిసిల్ల జిల్లా సర్వ సభ్య సమావేశం జరిగింది సమావేశానికి టీఎస్ జేయు వేములవాడ నియోజకవర్గ అధ్యక్షులు కోడం కనకయ్య అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి టీఎస్ జేయు రాష్ట్ర అధ్యక్షులు మెరుగు చంద్రమోహన్ ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ కోశాధికారి పాపని నాగరాజు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ జర్నలిస్టుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు సంక్షేమ పథకాలతో పాటు హెల్త్ కార్డులు హౌసింగ్ సొసైటీలు అక్రిడేషన్లు తదితర అంశాల విషయంలో రాష్ట్ర స్థాయిలో ఒక పాలసీని ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి జర్నలిస్టుకు యజమాన్యాలు జీతాలు ఇవ్వాలని ఆయన కోరారు. మనకోసం మనం జనం కోసం మనంగా జర్నలిస్టులు పనిచేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వం ఒకే జర్నలిస్టు సంఘాన్ని కాకుండా రిజిస్టర్ అయిన అన్ని సంఘాలను గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వమే నేరుగా దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కమిటీ అధ్యక్షులుగా కొల్లూరి శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శిగా జి.నరేష్ కోశాధికారిగా సిహెచ్ ప్రవీణ్ ఉపాధ్యక్షులుగా జె.మల్లేశం టీ నరసింహ స్వామి ఏ.శ్రీనివాస్ దూస రాజేందర్ సంయుక్త కార్యదర్శిగా చిలుక దేవదాస్ ఎన్.రామకృష్ణ ఆర్గనైజింగ్ సెక్రెటరీగా చిలుక బాబు కార్యవర్గ సభ్యులు రాంప్రసాద్ సంజయ్ బాలకృష్ణ మల్లేష్ గణేష్ చందు సురేష్ నరేష్ సంతోష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులుగా ఎన్నికైన కొల్లూరి శ్రీనివాస్ మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా యూనియన్ జాతీయ రాష్ట్ర నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు.

# విధుల కేటాయింపులో విడ్డురం

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి అనిల్ భగత్:



గని కార్మికుల సర్ఫర్స్ విధుల కేటాయింపులో విడ్డురంగా మారింది మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ ఏరియా. మూడు నెలల క్రితమే ఏరియా వ్యాప్తంగా 108 సర్ఫర్స్ జనరల్ మాజ్దూర్ విధుల కోసం పెద్ద సంఖ్యలో కార్మికులు దరఖాస్తులు పెట్టుకున్నారు. ఎంతో పారదర్శకంగా జరగా ల్సిన కేటాయింపులో మితిమీరిన రాజకీయ జోక్యం ఒక్కతైతే జిఎం సంజీవ్ రెడ్డి అనారోగ్యం కారణంగా మూడు మాసాల వరకు కార్మికులకు మోక్షం లభించలేదు. కొన్ని రోజుల క్రితం విడతల వారిగా 108 సర్ఫర్స్ జనరల్ మాజ్దూర్ విధులకు 98 మంది కార్మికుల సీనియారిటీ ప్రకారం కేటాయింపు చేయగా మరో పది సర్ఫర్స్ విధులకు వైద్యులచే పరీక్షించి కేటాయింపు కొనసాగుతోంది. రోడ్డు ప్రమాదంలో పలుమార్లు తీవ్రంగా గాయపడిన కార్మికుడు చేసుకున్న దరఖాస్తు పట్ల అధికార దుర్వినియోగం జరిగిందని అనడానికి కార్మికుడి పెట్టుకున్న దరఖాస్తు వివరాలను అధికారికంగా ప్రకటించకపోవడం వైద్యులచే పరీక్షలు సైతం జరపకుండా ఉండటం పట్ల అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ జోక్యం కారణంగా కార్మికులకు తీరని నష్టం జరుగుతుంది అనడానికి అద్దం పడుతోంది ఇటీవల పలువురికి కొంతకాలం పాటు సర్ఫర్స్ విధులు కేటాయించడం. బహిరంగంగా ప్రకటించాల్సిన కార్యాలయ కార్యకలాపాల సమాచారం కేవలం ఒకరిద్దరు అధికారుల చేతిలో ఉందని ఆరోపణలు జిల్లా వ్యాప్తంగా లేకపోలేదు. ఏరియా జీఎం సంజీవ్ రెడ్డి వివరణ కోరుతూ చరవాణికి ప్రయత్నం చేయగా వారు అందుబాటులోకి రాకపోవడం పట్ల పూర్తి వివరాలతో మరో కథనం కొనసాగింపు..

# లింగ నిర్ధారణ పై కొనసాగుతున్న విచారణ



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



లింగ నిర్ధారణపై విచారణ కొనసాగుతుందని జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. ఈ నెల 25న రెండు స్కానింగ్ మిషన్లను సీజ్ చేసిన విషయంలో విట్టం నడిపి సిద్దిరాములు,ఆయన దగ్గర పనిచేసే పృథ్విలకు నోటీసులు జారీ చేశామన్నారు. సీజ్ చేసిన ఒక మిషన్ సిద్దిరాములు కొడుకు డా.ప్రవీణ్ పేరిట రిజిస్ట్రేషన్ అయి ఉందని, మరొక మిషన్ ఎవరి పేరున ఉందో విచారణ చేస్తున్నామని తెలిపారు. లైసెన్స్ ఉన్నవారు మాత్రమే ఈ మిషన్లను ఉపయోగించాల్సి ఉందని పేర్కొన్నారు. రాజంపేటలో లింగ నిర్ధారణ ఘటనపై విచారణ జరుగుతుందని తెలిపారు. సిద్దిరాములు వద్ద పనిచేసిన వాళ్లే మొబైల్ టీంగా ఏర్పడి ఇళ్లలో లింగనిర్ధారణ పరీక్షలు చేస్తున్నారని తెలిపారు. లింగ నిర్ధారణ కట్టడి విషయంలో తమ శాఖలో ఎలాంటి లోపం లేదని, ప్రజల్లో అవగాహన వస్తే తప్ప దీనిని కట్టడి చేయలేమని తెలిపారు. డా. సిద్దిరాములపై నమోదైన కేసులో పెద్ద ఎత్తున ఆర్థిక లావాదేవీలు జరిగాయన్న ప్రశ్నకు బదులిస్తూ.. తాను ఆ సమయంలో లేనని తెలిపారు. గతంలో కేసులు నమోదు చేసి సమన్విత ఆస్పత్రిని సీజ్ చేస్తే చట్టంలో ఉన్న లొసుగుల ద్వారా హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుని రిలీజ్ చేసుకున్నారని తెలిపారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రోగ్రాం ఆఫీసర్ సుమిత్ర నాయక్, పట్టణ సిఐ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# అధిక ధరలను వెంటనే తగ్గించాలి

### కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు నశించాలి.

### కేరళ తరహాలో రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులు పంపిణీ చేయాలి.

### సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నాలో

### సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి




నీలగిరి వార్త, సూర్యాపేట టౌన్:-

దేశవ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం సిపిఎం కేంద్ర కమిటీ పిలుపు మేరకు సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు సిపిఎం సూర్యాపేట జిల్లాకమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నిత్యవసర సరుకుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని, వాటిని నియంత్రించడంలో బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. 2024 ఎన్నికలలో అచ్చేద్దిన్ పేరుతో దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు కావస్తున్నా నాటి నుండి నేటి వరకు దేశవ్యాప్తంగా అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని, పెరుగుతున్న ధరలను అరికట్టేందుకు చర్యలు చేపట్టడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని విమర్శించారు. పెరిగిన ధరలతో పేద, మధ్యతరగతి ప్రజలు, కార్మికులు,వ్యవసాయ కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడాలని డిమాండ్ చేశారు. కేరళ సిపిఎం ప్రభుత్వం రేషన్ షాపుల ద్వారా 14 రకాల నిత్యవసర వస్తువులను ప్రజలకు అందిస్తుందని దేశవ్యాప్తంగా ఈ విధానాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, పారేపల్లి శేఖర్ రావు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, మట్టిపల్లి సైదులు, నాగారపు పాండు,కోట గోపి,చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు జిల్లపల్లి నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, వేల్పుల వెంకన్న, వీరబోయిన రవి, మేకన బోయిన సైదమ్మ, కొప్పుల రజిత, మేకన బోయిన శేఖర్, పులుసు సత్యం, కొదమగుండ్ల నాగేష్, పల్లె వెంకటరెడ్డి, కందల శంకర్ రెడ్డి, బెల్లంకొండ సత్యనారాయణ, బుర్ర శ్రీనివాస్,దండ వెంకటరెడ్డి, పాండు నాయక్,నాయకులు ములకలపల్లి రాములు, సిరికొండ శ్రీను, అవిరే అప్పయ్య, వల్లపు దాసు సాయికుమార్, ములుకూరి గోపాల్ రెడ్డి, బాలు నాయక్, కృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కోనరావుపేట కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ ..





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

కోనరావుపేట మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆకస్మిక తనిఖీ .. రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం కేంద్రంలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయో అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు పాఠశాలలో శుద్ధజల కేంద్రంలో ఇబ్బంది ఉందని తెలపగ దానిని పరిశీలించి నూతన ప్లాంట్ ఏర్పాటు. చేస్తానని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని నాణ్యమైన భోజనం అందించాలని పాఠశాల విద్యాలయం బాధ్యులను ఆదేశించారు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూచించారు నీరు నిల్వ ఉండకుండా చూసుకుంటూ బ్లీచింగ్ పౌడర్ చల్లించాలని బాత్రూమ్ లు శుభ్రంగా ఉండేలా చూడాలని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్.ఓ ఇందిర ప్రజా ప్రతినిధులు సిబ్బంది విద్యార్థినిలు ఉన్నారు.

# తోపుడు బండ్లను ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం చెత్త సేకరణ కు తప్పుడు 76 బండ్లను కొబ్బరికాయ కొట్టి మున్సిపల్ కార్యాలయంలో ప్రారంభించిన మున్సిపల్ చైర్పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి,ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్, మాడూరి అనూష ప్రసన్నకుమార్, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఒకే ఉద్యోగి 10 రోజుల వ్యవధిలో రెండు సార్లు బదిలీ

### అక్రమం లేదా?అధికారుల లోపం?

### ఒకటే దగ్గర నుండి రెండు సార్లు బదిలీలు..?

### వేరే వేరే దగ్గర నుండి రిలీవ్ ఆర్డర్ లు..?

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ప్రభుత్వ వైద్య కళాశాల కామారెడ్డిలో, ఇటీవల ఒక ఉద్యోగి పదవిలోకి చేరిన 10 రోజుల్లోనే రెండుసార్లు బదిలీ చేయబడిన సంఘటన చర్చనీయాంశమైంది. 18 జూలై 2024న కౌన్సిలింగ్‌లో ఆప్షన్ తీసుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నుండి కామారెడ్డి ప్రభుత్వ వైద్య కళాశాలకు ఆఫీస్ సూపర్డెంట్‌గా చేరాడు. అయితే, మళ్ళీ 27 జూలై 2024న అతనికి సిరిసిల్ల నుండి సిద్దిపేట వైద్య ఆరోగ్యశాఖకు బదిలీ ఉత్తర్వులు జారీ చేయబడ్డాయి.కామారెడ్డి వైద్య కళాశాల నుండి బదిలీ ఎలాంటి ఉత్తర్వులు లేకుండానే అతనికి రిలీవింగ్ ఆర్డర్ ఇచ్చారు. ఈ ఘటనలో నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ వైద్య కళాశాల కామారెడ్డితో పాటు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సిద్దిపేట కూడా ఈ ఉత్తర్వులను అమలు చేశారు.పై అధికారుల చర్యలు పరిశీలనలోకి ఈ వ్యవహారంపై ఉన్నతాధి కారులు తగు చర్యలు తీసుకోవాలని ఉద్యోగస్తులు స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# మంత్రి పొంగులేటి సుధాకర్ రెడ్డి జన్మదిన వేడుకలు

నీలగిరి వార్త:



సాయంత్రం సెకరటేరియట్ లో రెవెన్యూ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్ మరియూ తదితరులు.

# పేద విద్యార్థుల సహాయార్థం



నీలగిరి వార్త హైదరాబాద్:

ఆర్య వైశ్య కమ్యూనిటీ ఇంటర్నేషనల్ శ్రీ కెసిఆర్ మూర్తి ఆధ్వర్యంలో సారాబ్ తులసి మేడం, ఉపేందర్ మొగుళ్లపల్లి చేతుల మీదుగా చి.చందన దుర్గా విద్యార్థినికి ఎంబిబిఎస్ సీటు సాధించిన సందర్భంగా ఫీజు నిమిత్తం 60000 నగదు ఇచ్చి ప్రోత్సహం చేసి సన్మానం చేసారు..

అదే విధంగా ముగ్గురు బిద కుటుంబంలకు 3 కుట్టుమిషన్ లు ఇవ్వటం జరిగింది..ఈ కార్యక్రమం లో కాపర్తి ప్రకాష్ మాడూరి శ్రీనివాస్ బుక్క రమేష్ కిరణ్,కటకం శ్రీనివాస్,రేణికింది శ్రీనివాస్, ప్రముఖులు పాల్గొన్నారు.. ఉపేందర్ మొగుళ్లపల్లి .

## వంగ మృతికి తోట నివాళులు

### శ్రీనివాసరావు కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సహాయం



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 28:**
స్థానిక 49 డివిజన్ దానవాయిగూడెం కు చెందిన వంగ శ్రీనివాసరావు సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ కార్పొరేటర్ బి ఆర్ ఎస్ నాయకులు తోట రామారావు మృతదేహం సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వంగ శ్రీనివాసరావు నిరుపేద కుటుంబం కుటుంబం. తక్షణ సహాయంగా తోట రామారావు ఆ కుటుంబానికి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తోట రామారావు గారు మాట్లాడుతూ తనకు తోచినంత ఆర్థిక సాయం అందించను అని తెలియజేసినారు. ప్రభుత్వం నుండి వచ్చే ఏ ఆర్థిక సహాయం ఏమైనా ఉంటే దగ్గరుండి ఆ కుటుంబానికి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో జి. నరసింహారావు, సిహెచ్ వీరభద్రం, రుద్ర రమేష్, వంగ శ్యాము, లింగారెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పించాలి

### ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ -28:**
ప్రజావాణిలో ప్రజలు ఇచ్చిన దరఖాస్తులకు ప్రత్యేక ప్రాధాన్యతనిచ్చి త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అదనపు కలెక్టర్, డా. పి. శ్రీజతో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన ఎన్. శ్యామ్ కుమార్ డిగ్రీ ఉత్తీర్ణత సాధించానని, 50 శాతం వైకల్యం ఉందని తనకు ఎక్కడైనా ప్రైవేట్ లో కూర్చుని చేసుకునే ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ పరిశీలించి వెంటనే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. బోనకల్లు మండలం గోవిందాపురం (ఎల్) గ్రామానికి చెందిన తమ్మారపు సామ్రాజ్యం కేంద్ర ప్రభుత్వ స్వాతంత్ర్య సమరయోధుల పెన్షన్ పొందుతున్నానని, తనకు ప్రభుత్వం నాలుగు ఎకరాల భూమి ఇచ్చిందని దానిని అమ్ముకునేందుకు ఎన్.ఓ.సి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ రికార్డులను వెరిఫై చేసి 7 రోజులలో రిపోర్ట్ చేయాలనీ కలెక్టర్ సూచించారు. చింతకాని మండలం సీతంపేట గ్రామానికి చెందిన వెగ్గళం సాహితీ తాను బీటెక్ పాస్ అయ్యానని, ఖమ్మం ప్రభుత్వ వైద్య కళాశాలలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో రికార్డ్ అసిస్టెంట్ పోస్టును ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ కు రాస్తూ పరిశీలించి అర్హత మేరకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఖమ్మం జిల్లా సమితి రెండు లక్షలకు పైగా రుణాలు ఉన్న రైతులకు 2 లక్షల రూపాయల రుణ మాఫీ, వానాకాలం యాసంగి రైతు భరోసా నిధులు, సన్న రకంతో పాటు దొడ్డు రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్, మిగిలిన పంటలకు మేనిఫెస్టోలో చెప్పిన విధంగా బోనస్ వెంటనే ప్రకటించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా రెవెన్యూ అధికారికి రాస్తూ ప్రభుత్వానికి దరఖాస్తు పంపాలని కలెక్టర్ సూచించారు. వైరా మండలానికి చెందిన దివ్యాంగులకు ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, రెవెన్యూ డివిజన్ అధికారికి రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎర్రుపాలెం మండలం సభినవీడు గ్రామానికి చెందిన చిన్నం రత్తయ్య ప్రమాదం కారణంగా తన ఎడమ కాలు తీసివేయడం జరిగిందని, తనకు సదరన్ స్లాట్ బుకింగ్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, డిపిఎం చేయూతకు రాస్తు తదుపరి సదరన్ క్యాంపులో స్లాట్ బుక్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారిణి ఎం రాజేశ్వరి, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ.ఓ. అరుణ, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి జన్మదినోత్సవంలో ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 28:**
రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినోత్సవంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి చేత కేకు కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పరితపించే నేత అని, ప్రభుత్వ పరంగా, వ్యక్తిగతంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, జారె ఆదినారాయణ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా డాక్టర్ బొల్లికొండ



### అభినందించిన పలువురు ప్రముఖులు

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 28:**
ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఖమ్మంకు చెందిన డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఆదివారం హైదరాబాద్ కోటి సెంటర్ లోని ఐఎంఏ హాల్లో ఐఎంఏ రాష్ట్ర కమిటీ సమావేశమై ఎన్నికలు నిర్వహించి నూతన కమిటీని ఎన్నుకున్నారు. కూసుమంచి మండలం చేగమ్మ గ్రామానికి చెందిన శ్రీనివాసరావు తన తండ్రి బొల్లికొండ నాగయ్య ప్రభుత్వ ఉద్యోగి అయినందున వారు ఖమ్మంలో నివాసం ఉన్నారు. కాకతీయ మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ విద్యనభ్యసించి ఆ తర్వాత పీజీ పూర్తి చేశారు.

**ఒదిగి ఎదుగుతున్న డాక్టర్ శ్రీనివాసరావు**

1999లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ గా బాధ్యతలు చేపట్టి. ఆర్థో స్పెషలిస్ట్ గా వైద్య సేవలు అందించారు. ఆ తర్వాత ప్రభుత్వ ఆసుపత్రిలో ఆర్ ఎంఓగా నాలుగు సంవత్సరాలు విశేషమైన సేవలు అందించి ప్రభుత్వ జిల్లా ఉన్నతాధికారుల మన్ననలు పొందారు. ప్రభుత్వ వైద్యుల సంఘం రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యుడిగా జిల్లా అధ్యక్షులుగా విశేషమైన సేవలు అందించారు. 2000 సంవత్సరంలో జిల్లా ఐఎంఏలో సభ్యుడిగా చేరి తన సేవలు అందిస్తూ జిల్లా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కమిటీలో మంచి పేరు సంపాదించారు. ఆ తర్వాత కాలంలో నాలుగు సంవత్సరాల పాటు ఐఎంఏ జిల్లా కార్యదర్శిగా పనిచేసే, ఆ తర్వాత ఒక సంవత్సరం పాటు ఐఎంఏ జిల్లా అధ్యక్షులుగా సమర్థవంతంగా తన బాధ్యతలు నిర్వహించారు. తర్వాత వర్కింగ్ కమిటీ సభ్యుడిగా కొనసాగుతూ రాష్ట్ర జాయింట్ సెక్రటరీగా బాధ్యతలు నిర్వహించారు. డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు సేవలను గుర్తించిన ఐఎంఏ రాష్ట్ర కమిటీ ఆదివారం జరిగిన ఆ కమిటీ సమావేశంలో నిర్వహించిన ఎన్నికలలో శ్రీనివాసరావును రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రి వైద్యుడిగా పేద ప్రజలకు విశేషమైన సేవలు అందిస్తూ సామాజికపరంగా తన సేవలను లయన్స్ క్లబ్ ద్వారా అందిస్తున్నారు. వైద్య పరంగా పేద ప్రజలకు సేవలు అందిస్తూ, ఐఎంఏ లో కీలక బాధ్యతలు నెరవేరుస్తూ ఖమ్మం లయన్స్ క్లబ్ సభ్యుడిగా చేరి పేద ప్రజలకు సామాజికపరంగా మరిన్ని సేవలు అందిస్తున్నారు. 2024లో ఖమ్మం లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా డాక్టర్ బొల్లికొండ బాధ్యతలు చేపట్టి ఇటీవల కాలంలో మున్నేరు వరద ముంపుకు గురైన ఖమ్మం ప్రజలను తమ అక్కున చేర్చుకున్నారు. ప్రాథమికంగా వారికి కావలసిన నిత్యావసర సరుకులను, దుస్తులను అందించి తన మానవీయతను చాటుకున్నారు. వైద్య పరంగా సామాజికపరంగా పేద ప్రజలకు అండగా నిలిచి అనేక రకాల సేవలు అందిస్తూ, విద్యాపరంగా రామకృష్ణ విద్యాలయం కమిటీ సభ్యుడిగా తన సేవలను అందిస్తున్నారు.

**పలువురి ప్రముఖుల అభినందనలు**

ఎదిగి ఒదుగుతూ, ఒదిగి ఎదుగుతున్న డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు ఐఎంఏ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులుగా ఎన్నిక పట్ల పలువురు ప్రముఖులు ఆయనను అభినందించారు. తెలంగాణ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ రవీంద్ర రెడ్డి, అధ్యక్షులు డాక్టర్ కే ప్రసాద్ రావు, ఖమ్మం ప్రముఖ సీనియర్



వైద్యులు డాక్టర్ ఎలమంచిలి రవీంద్రనాథ్, డాక్టర్ గురునాథం,



డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, ఐఎంఏ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కంభంపాటి నారాయణరావు, డాక్టర్ జగదీష్, కమిటీ సభ్యులు డాక్టర్ రెహానా బేగం ఖమ్మంకు చెందిన పలువురు ప్రముఖ వైద్యులు శ్రీనివాసరావును అభినందించారు. లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ వై ప్రభాకర్ రెడ్డి, ఎక్స్ లయన్ జిల్లా గవర్నర్ డాక్టర్ రాఘవరెడ్డి, రీజినల్ జోనల్ చైర్మన్ డాక్టర్ పూర్ణచంద్రరావు, ఖమ్మం లయన్స్ క్లబ్ కార్యదర్శి గెల్లా శ్రీరామ్ తదితరులు డాక్టర్ బొల్లికొండను అభినందించారు.

# వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు...!



### ఊరువాడ పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలు
### బైక్ ర్యాలీలతో హోరెత్తిన ఉమ్మడి ఖమ్మంజిల్లా
### రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాల నిర్వహణ
### కొత్తగూడెం జిల్లా కేంద్రంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం
### ముగింపు రోజు విజేతలకు పొంగులేటి చేతుల మీదుగా బహుమతుల పంపిణీ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్ 28:**
వర్ధిల్లు వెయ్యేళ్లు.... జీవించు నూరేళ్లు.... తరించే నీవాళ్లు... స్మరిస్తూ అయినోళ్లు... నేలతల్లి గొంతుఎత్తి పల్లెలన్నీ పళవించి తెలిపినాయి నీకూ ఈ క్షణం జన్మదిన శుభాకాంక్షలే అంటూ ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ఊరువాడ తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శీనన్న జన్మదిన వేడుకలను అట్టహాసంగా నిర్వహించారు. పొంగులేటి అభిమానులు బైక్ ర్యాలీలతో ఉమ్మడి ఖమ్మంజిల్లాను హోరెత్తించారు. పురవీధులన్నీ శీనన్న కటౌట్లు, ఫ్లెక్సీలు, భారీ హోర్డింగ్ లతో నిండిపోయాయి. ఉమ్మడి ఖమ్మంజిల్లాలోని ప్రతి పల్లెల్లో శీనన్న పుట్టిన రోజు వేడుకల కోలాహలమే కనిపించింది. రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలను చేపట్టారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పొంగులేటి శీనన్న పిలుపు మేరకు ఆయన అభిమానులు, కాంగ్రెస్ నేతలంతా సమాజ, సామాజిక కార్యక్రమాల్లోనే నిమగ్నమయ్యారు.

**ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో....**

మంత్రి పొంగులేటి ఖమ్మం, కూసుమంచి క్యాంపు కార్యాలయాల్లో పుట్టినరోజు సంబురాలు అంబరాన్నంటాయి. ఖమ్మం క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మద్దినేని బేబి స్వర్ణకుమారి, బాణోతు విజయ బాయి, గుమ్మా రోశయ్య, హరినాథబాబు, కల్లెం వెంకట్ రెడ్డి, మద్ది మల్లా రెడ్డి, కొప్పుల అశోక్, కొంగర జ్యోతిర్మయి, కీసర పద్మజా రెడ్డి, కర్లపూడి భద్రకాళి, పంతులు నాయక్, భీమనాథుల అశోక్ రెడ్డి, లింగాల రవికుమార్, గురుప్రసాద్, మియాభాయ్, కిలారు మనోహర్, ఉమ్మినేని కృష్ణ, కానుగుల రాధాకృష్ణ, మద్ది కిశోర్ రెడ్డి, అజ్మీరా అశోక్ నాయక్, తిప్పిరెడ్డి



రాజశేఖర్ రెడ్డి సహా వందలాది మంది పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ జెండా ఊపి దయాకర్ రెడ్డి ప్రారంభించారు. ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో దుంపల రవికుమార్ ఆధ్వర్యంలో రోగులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్, రక్తదాన శిబిరాలను నిర్వహించారు.

**ఖమ్మం, పాలేరు నియోజకర్గాల్లో....**

ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో శీనన్న పుట్టిన రోజు సంబురాలను కోలాహలంగా నిర్వహించారు. రామన్నపేటలో బండి మనోజ్ ఆధ్వర్యంలో బొమ్మస్వామి గుడి వద్ద రక్తదాన శిబిరాన్ని, దానవాయిగూడెంలో చల్లా కృష్ణ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఖమ్మం కైకొండాయిగూడెంలో నాగటి ఉపేందర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు, రక్తదాన శిబిరాలను చేపట్టారు. ఖమ్మం రూరల్ మండలం వరంగల్ క్రాస్ రోడ్డులో సురేష్ నాయక్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని, రాజీవ్ గృహకల్పలో రూరల్ మండల కమిటీ, పీఎస్ఆర్ యూత్ ఆధ్వర్యంలో మదర్ థెరిస్సా మిషనరీ చారిటీలో అన్నదాన కార్యక్రమం జరిపారు. ఖమ్మంలోని జీవన సంధ్యా వృద్ధాశ్రమం, అన్నం ఫౌండేషన్ లో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. బోనకల్, ముదిగొండ మండలాల్లోనూ అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. కల్లూరు మండలం నారాయణపురంలో పొంగులేటి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో వృద్ధులకు వస్త్రాల పంపిణీ, పేద విద్యార్థులకు ఉచితంగా నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. అదేవిధంగా కొత్తగూడెం ప్రకాశం స్టేడియంలో పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభమయ్యాయి. పోటీల ముగింపు రోజున విజేతలకు మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా బహుమతులను అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## ఏ.టి.సి. కోర్సుల అడ్మిషన్లకు నేడు తుది గడువు

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి అక్టోబర్28:**
ఖమ్మం జిల్లాలోని ఐటిఐ లలో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సుల ప్రవేశాల కొరకు రేపే (అక్టోబర్ 30) తుది గడువు అని, ప్రవేశానికి ఆసక్తి గల వారు వెంటనే దరఖాస్తు చేసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ కళాశాలలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ లను ప్రారంభించిందని, మన జిల్లాలో ఉన్న ఐటిఐలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ మం జూరై, 6 కోర్సులలో 172 సీట్లు అడ్మిషన్స్ ప్రారంభించడం జరిగిందని అన్నారు. సోమవారం నాటికి 172 సీట్లలో 147 సీట్లు భర్తీ కాగా, 25 సీట్లు మాత్రమే ఖాళీ ఉన్నట్లు, ఈ కోర్సులతో ఉపాధి అవకాశాలు ఖచ్చితంగా వుంటాయని అదనపు కలెక్టర్ అన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణత సాధించిన వారు ఏ.టి.సీ. కోర్సులు పొందేందుకు అర్హులని అదనపు కలెక్టర్ అన్నారు. జిల్లాలో ఒక సంవత్సరం కాలపరిమితి గల మ్యానుఫ్యాక్చరింగ్ ప్రాసెస్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రియల్ రోబోటిక్స్ %డ% డిజిటల్ మ్యాను ఫ్యాక్చరింగ్ టెక్నీషియన్, ఆర్టీజన్ యూజింగ్ అడ్వాన్స్డ్ టూల్ కోర్సులు, రెండు సంవత్సరాల కాలపరిమితి గల బేసిక్ డిజైనర్ అండ్ పర్చువల్ వెరిఫైయర్ (మెకానికల్),



అడ్వాన్సుడ్ సి.ఎన్.సి మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రిక్ వెహికల్ కోర్సులలో సీట్లు ఉన్నాయని తెలిపారు. అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్లలో కోర్సులలో జాయిన్ అయ్యేందుకు అడ్మిషన్ కోసం ఆన్ లైన్ పోర్టల్ లో దరఖాస్తు చేసుకొని ఒరిజినల్ సర్టిఫికెట్లతో (పదవ తరగతి మెమో, బోనఫైడ్ సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డ్) ఖమ్మం ఐటిఐ కేంద్రంలో సంప్రదించాలని, ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9100852344, 7095739332 లకు ఫోన్ చేయాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## వధూవరులను ఆశీర్వదించిన తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్ బుర్రి శ్రీరాములు



**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: అక్టోబర్ 28**
మునగాల: మండల పరిధిలోని కలకోవ గ్రామానికి చెందిన చిర్ర గురవయ్య, దుర్గమ్మ ల కుమారుడు చిర్రా అంజయ్య, శిరీష,ల వివాహం మునగాల మండలం బరాఖాత్ గూడెం, లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్ నందు, పాస్టర్ బూరుగడ్డ సామెల్ పీటర్ ఆధ్వర్యంలో పరిశుద్ధవివాహము నిర్వహించారు,ఈకార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రైతుసంఘం ఉపాధ్యక్షులు కామ్రేడ్ బుర్రి శ్రీరాములు హాజరై వధూవరులను ఆశీర్వదించారు,ఈకార్యక్రమంలో సిపిఎం పార్టీమండలకమిటీ సభ్యులు మండవ వెంకటాద్రి, సిపిఎం పార్టీనాయకులు సురభివెంకటనారాయణ గౌడ్, కొంపెల్లి లింగయ్య,పాతకోట్ల లింగయ్య,తదితరులు పాల్గొన్నారు.